# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 315 | హైదరాబాద్ | గురువారం | 01-05-2025 | పేజీలు: 08 | వెల 4/-


## కులగణనకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉంది..!




2

## పాకిస్తాన్‌కి భారత్ స్ట్రాంగ్ వార్నింగ్..

- ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు..
- హాట్‌లైన్‌లో పాకిస్తాన్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన భారత్..



2

# ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా?

## అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా?

## విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు.




**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మహాత్మ బసవేశ్వర జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన మాట్లాడారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతి పక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటున్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు

మిగతా 2వ పేజీలో

## భూదాన్ భూముల కేసులో ఐపీఎస్‌లకు చుక్కెదురు..



2

## రాజాసింగ్ ఆఫీస్ వద్ద పాక్ జెండాలు తొక్కుతూ నిరసన..

పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఫైర్



2

## గ్రూప్-1 అక్రమాలపై రంగంలోకి బండి సంజయ్..!

- భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు, తప్పిదాలు జరిగాయని అభ్యర్థుల ఆందోళన
- జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రికి వినతుల వెల్లువ
- అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకున్న బండి సంజయ్
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు స్వయంగా లేఖ రాసిన కేంద్ర మంత్రి
- అభ్యర్థులు లేవనెత్తిన సందేహాలను ఆ లేఖలో ప్రస్తావించిన సంజయ్



2

## బాలికల హవా..

గతేడాది కంటే 1.47 శాతం అధికం. 92.78 శాతం ఉత్తీర్ణత



2

తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

సత్తా చాటిన గురుకులాలు

టెన్త్ ఫలితాలు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

## కర్రెగుట్టలపై భద్రతా బలగాల పట్టు

- 9 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో విజయం సాధించిన సీఆర్‌పీఎఫ్
- నేరుగా కర్రెగుట్ట ప్రాంతానికి చేరుకున్న ఐజీ చీఫ్
- 9 రోజుల పాటు సాగిన ఆపరేషన్‌ను ఐజీ చీఫ్‌కు వివరించిన సీఆర్‌పీఎఫ్
- డ్రోన్లు, హెలికాప్టర్లతో ఆపరేషన్స్ చేసిన సీఆర్‌పీఎఫ్



2

## పార్లమెంట్ నుంచి పారిపోయింది రాహులే..

'గాయబ్' ట్వీట్‌పై ఎంపీ రఘునందన్ ఫైర్




2

## అందాల పోటీలు అవసరమా..?

స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దు ప్రభుత్వానికి సీపీఐ నారాయణ విజ్ఞప్తి



2

# పార్లమెంట్ నుంచి పారిపోయింది రాహులే..

**'గాయబ్' ట్వీట్‌పై ఎంపీ రఘునందన్ ఫైర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

ప్రధాని నరేంద్ర మోదీ టార్గెట్‌గా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం 'X' (ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్ పార్టీ పెట్టిన 'గాయబ్' పోస్ట్ పొలిటికల్‌గా కాకరేపుతోంది. పహల్గాం టెర్రర్ అటాక్ నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి పీఎం మోదీ డుమ్మా కొట్టిన విషయం తెలిసిందే. అయితే, అదే విషయాన్ని తప్పుబడుతూ ప్రధానిపై హస్తం పార్టీ చేసిన 'గాయబ్' పోస్ట్‌పై బీజేపీ నేతలు తీవ్రంగా ఖండించారు. అంతటితో ఆగకుండా కాంగ్రెస్ పార్టీపై ఓ రేంజ్‌లో మాటాల తూటాలు పేల్చారు. దీంతో వెనక్కి తగ్గిన ఆ పార్టీ వివాదాస్పద పోస్టును 'X' నుంచి తొలగించింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్‌పై ఎంపీ రఘునందన్ రావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాము పార్లమెంట్ లో విపక్షాలకు ఇచ్చే సమాధానాలతో దిమ్మతిరిగి పార్లమెంట్ నుంచి గాయబ్ అయ్యేది రాహుల్ గాంధీ నే సెటైర్లు వేశారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో కాంగ్రెస్ నేతల మాటలు ప్రజలకు ఇంకా బాధపెట్టేలా ఉన్నాయని కామెంట్ చేశారు. దేశ సమగ్రతకు భంగం కలిగేలా ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి వాళ్లకు దేశంలో ఉండే హక్కు, అర్హత లేదని రఘునందన్ రావు కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు.




# ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా?



**మొదటిపేజి తరువాయి**

తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు.

మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

# కర్రెగుట్టలపై భద్రతా బలగాల పట్టు

- 9 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో విజయం సాధించిన సీఆర్‌పీఎఫ్
- నేరుగా కర్రెగుట్ట ప్రాంతానికి చేరుకున్న ఐబీ చీఫ్
- 9 రోజుల పాటు సాగిన ఆపరేషన్‌ను ఐబీ చీఫ్‌కు వివరించిన సీఆర్‌పీఎఫ్
- డ్రోన్లు, హెలికాప్టర్లతో ఆపరేషన్స్ చేసిన సీఆర్‌పీఎఫ్

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లో విస్తరించిన కర్రెగుట్టలపై భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ నిర్వహించాయి. గత 9 రోజులుగా కొనసాగిన ఈ ఆపరేషన్‌లో కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్ పీఎఫ్) ఘనవిజయం సాధించింది. మావోయిస్టుల చొరబాట్లకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టారు. డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో అడవుల్లో కష్టమైన ప్రదేశాలను గుర్తించి సమర్థవంతంగా భద్రతా బలగాలు తనిఖీలు జరిపాయి. ఈ ఆపరేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో ఇంటెలిజెన్స్ బ్యూరో (IB) చీఫ్ స్వయంగా కర్రెగుట్ట ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ జరిగిన ఆపరేషన్ వివరాలను సీఆర్ పీఎఫ్ అధికారులు ఆయనకు వివరించారు. ఇప్పటికే మావోయిస్టుల డంపులు, సొరంగాలను గుర్తించిన భద్రతా బలగాలు, వాటిని నిర్వీర్యం చేయడంలో విజయవంతమయ్యాయి.

ఈ నేపథ్యంలో కర్రెగుట్టలపై సీఆర్ పీఎఫ్ బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనితో ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ప్రాంతాలకు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేయనున్నారు. భవిష్యత్తులో కూడా మావోయిస్టుల కదలికలపై గట్టి పట్టు సాధించేందుకు ఇది కీలకదైన అడుగుగా భావిస్తున్నారు అధికారులు. 9 రోజుల పాటు సాగిన ఆపరేషన్‌లో పాల్గొన్న తొలి టీమ్‌ను అధికారులు వెనక్కి పంపించి, కొత్త బృందాన్ని రంగంలోకి దింపారు. దీనితో భద్రతా చర్యలు మరింత బలపడనున్నాయి. సమగ్ర రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.



# పాకిస్తాన్‌కి భారత్ స్ట్రాంగ్ వార్నింగ్..

- ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు..
- హాట్‌లైన్‌లో పాకిస్తాన్‌కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన భారత్..

**పహల్గామ్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. అయితే, ఎలాంటి కవ్వింపులు లేకుండానే పాకిస్తాన్ కాల్పు విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి కాల్పులు జరుపుతోంది. నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వెంబడి పదే పదే జరుగుతున్న కాల్పుల ఉల్లంఘనపై భారత్ పాకిస్తాన్‌కి గట్టి వార్నింగ్ ఇచ్చిందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి.

రెండు దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్(డీజీఎంఓలు) మంగళవారం హాట్‌లైన్‌లో భారత్ పాకిస్తాన్‌ని హెచ్చరించింది. మంగళవారం ఉదయం వరకు కాల్పుల విరమణ ఎల్ఓసీ వరకు మాత్రమే పరిమితమైంది. అయితే, రాత్రి జమ్మూలోని పర్గ్వాల్ సెక్టార్‌లోని అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ దళాలు కాల్పులు జరపడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

పాకిస్తాన్, భారత్ సైనిక చర్యలకు సిద్ధమైందని, తమ ఆర్మీ, నేవీ సిద్ధంగా ఉందని ప్రకటించిన కొద్దిసేపటికే భారత్ వార్నింగ్ ఇచ్చింది. భారత్ దాడి చేస్తుందనే భయంతో పాకిస్తాన్ తన కరాచీ పోర్టులో నేవీ షిప్‌లను, జలంతర్గాముల్ని మోహరించింది. దేశంలో విమాన కార్యకలాపాలను ఆ దేశ ఎయిర్‌ఫోర్స్ 50 శాతానికి తగ్గించింది. పాక్ మంత్రి ఒకరు ఇప్పటికే భారత్ రాబోయే 2436 గంటల్లో దాడి చేస్తుందనే సమాచారం తమ వద్ద ఉందని అన్నారు.

అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పర్గ్వాల్ సెక్టార్‌లో పాక్ ఉల్లంఘటన తర్వాత భారత దళాలు వేగంగా స్పందించాయి. అదనపు బీఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారు. మరోవైపు, ఎల్ఓసీ వెంబడి రాజౌరీ జిల్లాలోని నౌషేరా, సుందర్ బానీ సెక్టార్, జమ్మూ లోని అఖ్నూర్ సెక్టార్ , కాశ్మీర్ బారాముల్లా, కుప్వారా జిల్లా సరిహద్దుల్లో కూడా పాక్ కాల్పులకు తెగబడింది.



# బాలికల హవా..

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో 2024లోని టెన్త్ ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ ఏడాది టెన్త్ పరీక్షలకు వచ్చిన 9.85 లక్షల మంది విద్యార్థుల్లో 92.78 శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కంటే ఈ శాతం 1.47 పాయింట్ల మెరుగుదలని సూచిస్తోంది, ఇది విద్యా రంగంలో తెలంగాణ రాష్ట్రం చేసిన ప్రగతి చాటుతుంది. ఈ ఫలితాలను తెలంగాణ రాష్ట్ర విద్యామంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 5,07,107 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వీరిలో రెగ్యులర్ , ప్రైవేట్ అభ్యర్థులు ఉన్నారు. విడుదలైన ఫలితాల ప్రకారం, రెగ్యులర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 92.78 శాతంగా నమోదైంది. ఇది గత ఏడాది నమోదైన 91.31 శాతం ఉత్తీర్ణతతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల, దాదాపు 1.47 శాతం అధికం.

ఫలితాల వివరాల్లోకి వెళితే, ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈసారి కూడా బాలికలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకున్నారు. బాలురు 91.32 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణతతో వారిని అధిగమించారు. రెగ్యులర్ విద్యార్థుల్లో బాలికల ఉత్తీర్ణత శాతం బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉండటం విశేషం. ఇక ప్రైవేట్ విద్యార్థుల విషయానికి వస్తే, వారి మొత్తం ఉత్తీర్ణత శాతం 57.22 శాతంగా ఉంది. ఇక్కడ కూడా బాలికలే పైచేయి సాధించారు. ప్రైవేట్ బాలురు 55.14 శాతం ఉత్తీర్ణత సాధిస్తే, బాలికలు 61.70 శాతం ఉత్తీర్ణతతో వారి కంటే 6.56 శాతం అధికంగా రాణించారు.

పాఠశాలల వారీగా ఫలితాలను పరిశీలిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా 4,629 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశాయి. ఇది విద్యా వ్యవస్థలో సానుకూల దృక్పథాన్ని తెలియజేస్తుంది. అయితే, మరోవైపు రెండు పాఠశాలలు మాత్రం ఒక్క విద్యార్థిని కూడా ఉత్తీర్ణత సాధించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

జిల్లాల వారీగా ఫలితాలను విశ్లేషిస్తే, మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అత్యధికంగా 99.29 శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ జిల్లా విద్యా రంగంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు ఫలితాలు తెలియజేస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వికారాబాద్ జిల్లా అత్యల్పంగా 73.97 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసింది. ఈ జిల్లాలో విద్యా ప్రమాణాలు పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ప్రాంతాల మధ్య ఉన్న ఈ వ్యత్యాసాలను తగ్గించడానికి ప్రభుత్వం సమగ్రమైన ప్రణాళికలు రూపొందించాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

ఈసారి ఫలితాల్లో గురుకుల పాఠశాలలు తమ సత్తాను మరోసారి చాటాయి. దాదాపు 98.7 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి, సాధారణ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచాయి. క్రమశిక్షణతో కూడిన విద్య, ప్రత్యేక శిక్షణ , నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన ఈ పాఠశాలల విజయానికి ముఖ్య కారణం. ప్రైవేటు పాఠశాలలు కూడా 94.21 శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలు సాధించాయి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం గమనార్హం. ఈ పాఠశాలల్లో విద్యా సౌకర్యాలు మెరుగుపరచడం, ఉపాధ్యాయుల కొరతను అధిగమించడం , విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఫలితాలు మెరుగుపరచవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

# గ్రూప్1 అక్రమాలపై రంగంలోకి బండి సంజయ్..!

- భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు, తప్పిదాలు జరిగాయని అభ్యర్థుల ఆందోళన
- జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రికి వినతుల వెల్లువ
- అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకున్న బండి సంజయ్
- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు స్వయంగా లేఖ రాసిన కేంద్ర మంత్రి



**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** గ్రూప్1 మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అక్రమాలు, అవినీతి ఆరోపణలతోపాటు తీవ్రమైన తప్పిదాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతోపాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రంగంలోకి దిగారు. వేలాది మంది అభ్యర్థులు ఆయనను కలిసి గ్రూప్1 అక్రమాలపై వినతి పత్రాలు అందజేస్తుండటంతోపాటు ఆ నియామకాలను రద్దు చేయాలని, మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్న నేపథ్యంలో బండి సంజయ్ గ్రూప్1 పరీక్షా ఫలితాలపై టీజీపీఎస్సీ నుండి సమాచారం తెప్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, ఫలితాల విషయంలో అనేక అక్రమాలు, అవకతవకలు, తప్పిదాలు జరిగాయని, నిబంధనల ఉల్లంఘన జరిగిందని పేర్కొంటూ గ్రూప్1 అభ్యర్థులు పలుమార్లు తన దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో అభ్యర్థుల విజ్ఞప్తులను, ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టీజీఎస్పీఎస్సీ పైన ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగా గ్రూప్1 పరీక్ష, ఫలితాలకు సంబంధించి ఈ కింది సమాచారాన్ని వారం రోజుల్లో పంపగలరని కోరుతూ పేజీల లేఖ రాశారు.

అందులో ప్రధానంగా మార్కుల ప్రకటన, నోటిఫికేషన్ ఉల్లంఘన, పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన పొరపాట్లతోపాటు ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు టాప్ ర్యాంకులు రావడాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. వీటికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లో పంపాలని ఛైర్మన్ ను కోరారు. మరోవైపు హైకోర్టులో గ్రూప్1 కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో... టీజీపీఎస్సీ నుండి వచ్చిన సమాచారం ఆధారంగా అవసరమైతే తాను సైతం కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. అంతిమంగా గ్రూప్1 అభ్యర్థుల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని భావిస్తున్న బండి సంజయ్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో అవినీతి, అక్రమాలు, తప్పిదాలకు తావులేకుండా మెరిట్ ప్రాతిపదికగా ఉద్యోగ నియామకాలు జరిగేలా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా పలు సందేహాలను వ్యక్తం చేస్తూ వాటిని నివృత్తి చేయాల్సిందిగా టీజీపీఎస్సీ ఛైర్మన్ ను కోరారు.

# ఐపీఎస్‌లకు చుక్కెదురు..

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

భూదాన్ భూముల కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారులు మహేష్ భగవత్, స్వాతి లక్రా, సౌమ్య మిశ్రాకు హైకోర్టులో చుక్కెదురైంది. ఐఏఎస్, ఐపీఎస్, ఉన్నతాధికారులకు చెందిన భూదాన్ భూములను ఈనెల ఏప్రిల్ 27 నుంచి నిషేధిత జాబితాలో పెట్టాలని ఏప్రిల్ 24న హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆదేశాలను సవాలు చేస్తూ ఆ ముగ్గురు ఐఏఎస్‌లు మంగళవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే ఇవాళ ఆ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. కేసులో తదుపరి వాదనలు కూడా సింగిల్ బెంచ్‌లోనే వినిపించాలని ఐపీఎస్ తరపు న్యాయవాదులను ఆదేశించింది.

అయితే, మహేశ్వరం మండల పరిధిలోని నాగారంలో సర్వే నెంబర్ 194లో ఉంది పట్టా భూమేనని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తమ వాదనలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసిందని ధర్మాసనానికి విన్నవించారు. పిటిషనర్ అభ్యర్థనకు మించి ఉపశమనం కల్పిస్తూ సింగిల్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా పిటిషన్ ఉపసహరించుకోవడానికి అనుమతి ఇవ్వొద్దని రిజిస్ట్రీని సింగిల్ బెంచ్ ఆదేశించే అధికారం లేదని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. కేసులో తదుపరి వాదనలు కూడా సింగిల్ బెంచ్‌లోనే వినిపించాలని ఐపీఎస్ తరపు న్యాయవాదులకు సూచించింది.

కాగా, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామం సర్వే నంబర్ 181, 182, 194, 195లోని భూదాన్ భూములు అన్యాక్రాంతం అయినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. అందులో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పేర్లు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో నాగారంలోని భూదాన్ భూముల్లో అక్రమాలపై విచారణ జరపాలంటూ మహేశ్వరం మండలానికి చెందిన బిర్ల మల్లేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఉన్నతాధికారులు ఫోర్జరీ పత్రాలు సృష్టించి, రెవెన్యూ రికార్డులను తారుమారు చేసి బినామీ లావాదేవీలతో చట్టవిరుద్ధంగా భూదాన్‌భూములను బదలాయించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. అదేవిధంగా భూదాన్ చట్ట, తెలంగాణ భూదాన, గ్రామదాన నిబంధనలు 1965కు విరుద్ధంగా పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు సొంత పేర్లతో పాటు కుటుంబ సభ్యుల పేర్లతో కొనుగోలు చేశారని తెలిపారు. మొత్తం వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీతో విచారణ జరిపించాలని కోరారు. అయితే ఆ పిటిషన్‌పై 2025, ఏప్రిల్ 24న జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారణ చేపట్టి కీలక ఆదేశాలు జారీ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామం సర్వే నంబర్ 181, 182, 194. 195లోని భూదాన్ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు సబ్ రిజిస్ట్రార్లకు గురువారం ఆదేశాలు జారీ చేశారు.

# కులగణనకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో లో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని. ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజయం అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని ఆయన తెలిపారు. కుల గణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జన గణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# అందాల పోటీలు అవసరమా..?

- స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దు
- ప్రభుత్వానికి సీపీఐ నారాయణ విజ్ఞప్తి

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో అందాల పోటీలను అందరూ వ్యతిరేకించాలని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులో మేనకోడలకు చెందిన కావేరి ఫుడ్ ప్రొడెక్ట్ షాపును నారాయణ ప్రారంభించి మాట్లాడారు. తన మేనకోడలు పావని అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని ఛలోక్తులు విసిరారు. కానీ అలా చేయడం తప్పని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని కోరారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీలు నిర్వహించడం అత్యంత బాధాకరమన్నారు. ఈ పోటీలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకుందని గుర్తుచేశారు. పది మందికి జీవనాధారం కల్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అందాల పోటీ అంటే ఏంటి? స్త్రీ జాతిని నడిరోడ్డులో పెట్టి వేలం వేయడం కాదా? ఇది పద్ధతి కాదు.. స్వయం శక్తితో బతికేందుకు స్త్రీలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. అందాల పోటీలు నిర్వహించే రేవంత్‌రెడ్డికి బుద్ధిలేదన్నారు. రూ.25కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెప్పుకోవడం అత్యంత పవిత్రమైన స్త్రీ జాతిని అవమానించడమేనన్నారు.

# రాజాసింగ్ ఆఫీస్ వద్ద పాక్ జెండాలు తొక్కుతూ నిరసన..

**పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఫైర్**



**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

బీజేపీ ఫైర్ బ్రాండ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి తెలంగాణ పోలీసులపై ఫైర్ అయ్యారు. తెలంగాణ పోలీసులకు పాకిస్తాన్ పట్ల ఎందుకంత ప్రేమ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పహెల్గాంలో ఉగ్రదాడికి నిరసనగా తన కార్యాలయానికి వచ్చిపోయేవాళ్లు తొక్కుకుంటూ వెళ్లేలా పాకిస్తాన్ జెండాను నేలకు అతికిస్తే దాన్ని పోలీసులు తొలగిచండం ఏంటని మండిపడ్డారు. పహెల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా ఓ వైపు సీఎం రేవంత్ రెడ్డి, ఒవైసీ క్యాండిల్ ర్యాలీ చేస్తూ మరో వైపు ఆ ఆదాడికి నిరసనగా పాకిస్తాన్ జెండాలు పెడితే వాటిని తొలగించాలని ఆదేశాలు ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ రకమైన రాజకీయం రేవంత్ రెడ్డి, పోలీసులకు మంచిదికాదన్నారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ వీడియోను రిలీజ్ చేశారు.

తాను తిరుపతిలో ఉన్నాని నిన్న తన కార్యాలయంలో మా బీజేపీ కార్యకర్తలు నా ఆఫీస్ మెట్ల వద్ద పాకిస్తాన్ జెండాను ప్రింట్ తీసుకువచ్చి అతికించారు. వాళ్లు మంచి పని చేశారు. కానీ లోకల్ పోలీసులకు భయం ఎందుకో? ఏ దేశ ద్రోహి వారికి కంప్లయింట్ చేశారో తెలియదు. ఆ ఫ్లెక్సీని పోలీసులు తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తాను పోలీసు ఉన్నతాధికారిని ప్రశ్నిస్తే అది పాకిస్తాన్ జెండా కాదని ఇస్లామిక్ జెండా అని అందుకే దాన్ని తొలగించామని తొలుత చెప్పారని పోలీసులకు ఇస్లామిక్ జెండాకు, పాకిస్తాన్ జెడాకు తేడా తెలియదా అని నిలదీస్తే పాకిస్తాన్ జెండాను గుర్తించడంలో తమ పోలీసులు పొరపడ్డాని ఉన్నతాధికారి చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ జెండాకు, ఇస్లామిక్ జెండాల మధ్య చాలా తేడా ఉందని ఈ విషయం తెలియకుండానే నిన్న తన కార్యాలయానికి పోలీసులు వచ్చి చాలా తమాషా చేశారన్నారు. పోలీసులకు పాకిస్తాన్ పై ఎందుకింత ప్రేమ పుట్టుకువస్తోందని ప్రశ్నించారు. పహెల్గాంలో ఉగ్రవాదులు హిందువులను కాల్చి చంపడంపై దేశప్రజలంతా కోపంతో రగిలిపోతుంది. పాకిస్తాన్ ను, ఉగ్రవాదులకు బుద్ధిచెప్పేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తుంటే తెలంగాణ పోలీసులు పాకిస్తాన్ జెండాలు ఎక్కడ పెడితే వాటిని తొలగిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.

# 10వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించిన నారాయణ స్కూల్స్,ఖమ్మం

**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** 10వ తరగతి ఫలితాల ప్రకటనతో నారాయణ స్కూల్స్ విద్యాపరంగా మరో మైలురాయిని ప్రకటించడం గర్వంగా ఉంది .ఓ ఎన్ సి ఎస్ కవిరాజ్ నగర్ విద్యార్థి సాహు సాయి శ్రీ వర్ధన్ హాల్ టికెట్ నెంబర్ 2531104412 473/500,ఇ ఎన్ సి ఎస్ జమ్మిబండ విద్యార్థి శంకర్ నందన్ సర్వదేవభట్ల హాల్ టికెట్ నెంబర్ 2531100548 570/600,షేక్ రుక్త హాల్ టికెట్ నెంబర్ 2531100714 569/600 సాధించారు . రెండు బ్రాంచ్‌లు 100% ఉత్తీర్ణత శాతాన్ని సాధించాయి మరియు 95% పైగా విద్యార్థులు 500 కు పై మార్కులు సాధించారు . విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు పాఠశాల నిర్వహణ యొక్క కృషి ,అంకితభావం మరియు నిబద్ధతను ప్రదర్శించాయి.ఈ విజయాన్ని సాధ్యం చేసిన వారి అవిశ్రాంత కృషి మరియు జట్టుకృషికి నారాయణ స్కూల్స్ ఏజీఎం రాంకీ అభినందించారు. యాజమాన్యం అందరు విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను అభినందించింది. ఇంత అద్భుతమైన ఫలితాలతో, నారాయణ ఖమ్మం జిల్లాలో విద్యాపరంగా అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తునేన్నారు . ఈ అద్భుతమైన ఫలితాలను ఆర్ ఐ క్రాంతి,కోఆర్డినేటర్ ప్రవీణ్,ప్రిన్సిపాల్ అమల రేఖ, ఏ డి లు మాధవరావు,షరీఫ్ అభినందించారు.ఈ అత్యుత్తమ పనితీరు నారాయణ ఫలితాల ఆధారిత బోధనా పద్ధతి,స్థిరమైన విద్యా మద్దతు మరియు విద్యార్థి కేంద్రీకృత వ్యూహాలకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు.మా విద్యార్థులు ఉత్తీర్ణులవ్వడమే కాకుండా అద్భుతమైన గ్రేడ్‌లను కూడా సాధించి సంస్థకు కీర్తిని తెచ్చిపెట్టారు.





# మేనమామ ప్రశంసల కోసమే ఎదురుచూస్తున్నావా ఇంకా..?

- హరీష్ రావు పరిజ్ఞానంపై జగ్గారెడ్డి ప్రశ్నలు
- బీజేపీ–ఆరెస్సెస్–కాంగ్రెస్ మధ్య సంబంధాలపై సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం యాక్టింగ్‌కు ఇంజినీరు, మేస్త్రి హరీష్‌నే అంటూ విమర్శ

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

మాజీ మంత్రి హరీష్‌రావుపై కాంగ్రెస్ సీనియార్ నాయకులు జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ..హరీష్ నువ్వు బయట చాలా బిరుదులు తెచ్చుకున్నావని, ఒకడు ట్రబుల్ షూటర్ అంటారని, ఇంత పరిజ్ఞానం ఉన్న నువ్వు.. చిన్న లాజిక్ మర్చిపోయావన్నారు జగ్గారెడ్డి. గల్లీ నుండి ఢిల్లీ రాజకీయం వరకు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనా? బీజేపీ పుట్టకముందే ఆర్ ఎస్ ఎస్ ఉన్నది, అయితే ఈ రెండు పార్టీలు రాజకీయ అవగాహన కలిగి ఉంటాయా? అని హరీష్‌రావుపై విమర్శలు చేశారు. ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందా? మతం మీద రాజకీయాలు చేసే బీజేపీని చూసి, అన్ని మతాలు సమానం అనేవి కాంగ్రెస్ ఎందుకు చెబుతోంది? అని ఆయన ప్రశ్నించారు జగ్గారెడ్డి.

ఇంకా, హరీష్ రావు రాజకీయాలలో ఎక్కువ భాగం యాక్టింగ్ మీద ఆధారపడి ఉంటారని జగ్గారెడ్డి అన్నారు. మీ అంత యాక్టింగ్ మాకు రాదని, ఇంజనీరు, మీరే, మేస్త్రి, మీరే అని ఆయన ఎద్దేవా చేశారు. కేసీఆర్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీమీదే మీరు ఆధారపడి పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. SLBC, SRSP వంటి ప్రాజెక్టులు కట్టినప్పుడు కాంగ్రెస్ నేతలు ఇలాంటి యాక్టింగ్ చేయలేదని,



మీరు కాళేశ్వరం దగ్గర మంచం వేసుకుని, మస్తు యాక్టింగ్ చేసారు అని జగ్గారెడ్డి విమర్శించారు. మీరు చేసిన తప్పులు, ఇప్పుడు మాపై నిందలు వేస్తున్నారని, మీరు చేసే పనులలో ఒక తేడా లేకుండా, జనాలు అంగీకరించడానికి మీరు మళ్లీ ప్రయత్నిస్తున్నారు అని జగ్గారెడ్డి ఆరోపించారు.

# పది ఫలితాల్లో సత్తా చాటిన విధ్యార్ధిని,విధ్యార్ధులకు శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క మల్లు చే హైదరాబాద్ (రవింద్ర భారతి) లో వెలువడించిన పదోవ తరగతి ఫలితాల లో భాగంగా.తెలంగాణ రాష్టం,ప్రత్యేకంగా వైరా నియోజకవర్గం లో ఉత్తీర్ణులైన.విద్యార్ధిని,విద్యార్ధులకు వైరా నియోజకవర్గం శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ శుభాభినందనలు తెలియచేసారు. ఇదే ఉత్తేజంతో భవిష్యత్ కాలంలో ఉన్నత స్థానాలను అదురోహించాలని,తల్లిందండ్రులకు,నడయాడిన నేలకు మంచి పేరు తీసుకురావాలని అకాంక్షించారు. ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థిని,విద్యార్ధులకు దేవుడు మనోధైర్యం కల్పించాలని,క్షణకా అవేశపు నిర్ణయాలను తీసుకోకుడదు అని,క్రుంగు బాటుకు లోను కాకుండా,మన కోసం కష్టపడుతున్న తల్లి దండ్రులను ద్రుష్టి ఉంచుకొవాలని,ప్రతి విజయం ఓటమితో ఫ్రారంభం అవుతుంది అని,పునరుత్తేజంతో ముందుకు సాగాలని,ఈ పోటి ప్రపంచంలో పోటి పడి ముందుసాగాలని అకాంక్షించారు.




# పది ఫలితాల్లో గర్రెపల్లి మోడల్ స్కూల్ విజయభేరి..!

- అత్యుత్తమ మార్కులతో సత్తా చాటిన గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్




**సుల్తానాబాద్,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** పదవ తరగతి ఫలితాల్లో సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని ప్రిన్సిపల్ గోల్డి బల్బీర్ కౌర్ పేర్కొన్నారు.అలాగే మోడల్ స్కూల్ విద్యార్థులు మొత్తంగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.వీరిలో ఎ.శివప్రసాద్ 564/600, డి. శ్రీనిధి 554/600, ఎస్.శివమణి 548/600, సి హెచ్. సంజన 541/600, కే.చంద్రబాను సుహాస్ 535/600 లు అత్యధిక మార్కులు సాధించారు.ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందిస్తే సంచలనాత్మక విజయాలను నమోదు చేయవచ్చని చెప్పటానికి నేటి ఫలితాలే నిదర్శనం అన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన,పర్యవేక్షణ, విద్యార్థుల నిరంతర కృషితోనే ఇలాంటి అత్యధిక ఘనవిజయాలు సాధ్యమని తెలిపారు.అలాగే పాఠశాలలో పదిహేను మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించారని తెలిపారు.అనంతరం విద్యార్థిని,విద్యార్థులను మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్ కౌర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో సాయి మెరిట్ హై స్కూల్ రికార్డు విజయం.

**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు బుధవారం విడుదల కాగా,ముదిగొండ మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన సాయి మెరిట్ హై స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆల్ టైం రికార్డు స్థాయిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించి,500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 24కు చేరుకోవడం గమనార్హం .ఈ విద్యాసంస్థకు చెందిన 49 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.వారందరూ ఉత్తీర్ణతతో పాటు 100% ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు. ఇందులో 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది ఉన్నారు.మధు గోపాల్ 566, వినోద 565,సుప్రియ 565, వైదేహి 562,యామిని 559, దీపిక 556,ప్రీతి సాధన 555, మార్కులు సాధించారు.ఈ విజయంతో సాయి మెరిట్ హై స్కూల్ స్థానికంగా మాత్రమే కాకుండా రాష్ట్ర స్థాయిలో మోడల్ విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. సమర్థవంతమైన విద్యా నిర్వహణతో విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి ఈ సంస్థ కొనసాగుతోంది. ఈ విజయానికి సహకరించిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం.

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):** జంగారెడ్డిగూడెం పట్టణ 4 వార్డు లొ వారధి వార్షికోత్సవ సందర్భంగా మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు రావూరి కృష్ణ మరియు మున్సిపల్ కమీషనర్ వార్డు కౌన్సిలర్ తాతాజీ,బిజెపి జిల్లా నాయకులు రామలక్ష్మి అల్లూరి రామకృష్ణ,ఉక్కుర్తి సీతా రామాంజనేయులు నాయుడు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుక

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో ది.30/4/2025 న తెలుగు శాఖ ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ జయంతి వేడుకను పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు,శ్రీ శ్రీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహాప్రస్థానం,ఇది తెలుగు సాహిత్యంలో విప్లవాత్మక కవిత్వానికి మార్గదర్శకంగా నిలిచిందని,మార్క్సిజం, కమ్యూనిజం వంటి భావజాలాలపై ప్రభావితమై, సామాజిక అసమానతలను ప్రశ్నించే విధంగా రచనలు చేశారనీ తెలియపరిచారు. తెలుగు శాఖ అధిపతి డాక్టర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ కనీసం వేయి సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు సాహిత్యంలో కవితను ఇలా నిర్వచించి,ఇంత కవితాత్మకంగా వర్ణించి,ఇంత అద్భుత సృష్టి చేసిన మరో కవి శ్రీ శ్రీ అని వివరించారు.తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ బి సరస్వతి మాట్లాడుతూ శ్రీ శ్రీ రాసిన కవితలు హృదయంతో ఆలోచిస్తే అన్నీ వాస్తవాలే కళ్ళ ముందు కనిపించినట్టు ఉంటాయని యువత కోసం రాసిన కుదిరితే పరిగెత్తు, లేకపోతే నడువు,అది చేతకాకపోతే పాకుతూ పో అనే కవితను వివరించారు .ఈ జయంతి వేడుకలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# వికలాంగులకు ఒక ఇల్లుకూడా కేటాయించకపోవడం బాధాకరం.

**ముదిగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాకు దిగిన మండల వికలాంగుల సంఘం.**

**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులో వికలాంగులకు ఒక ఇల్లు కూడా కేటాయించకపోవడంపై ఎంపీడీవో కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కు దిగారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు లిస్టు విడుదలలో 5% ఇల్లు వికలాంగులకు కేటాయిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని కానీ ఇప్పుడు విడుదలైన లిస్టులో కనీసం ఒక్క వికలాంగుడకు కూడా ఒక ఇల్లు కూడా కేటాయించకపోవడానికి తమని ఏంతో బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మండలంలో వికలాంగులకు ఐదు శాతం ఇస్తానన్న ప్రకారం ఇల్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొజ్జ జీవరత్నం, ముదిగొండ మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గుంజులూరి వీరబాబు, పాలకేటి సీతారాములు, సురభి నరసింహారావు, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు, ముదిగొండ మండల వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# సింహగిరి పై దుర్ఘటనకు కారణం అనాచారమే

**సామాన్య జనానికి పెద్ద పీట అంటే ఇదేనా**

**విశాఖపట్నం,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం) :** సింహాచల క్షేత్రంలో అక్షయ తృతీయ రోజు శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి నిజరూప దర్శన సందర్భంగా దుర్ఘటన జరగడం దురదృష్టకరమని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మఠ్ మండిర్ టోలి పూడి పెద్ది శర్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా దేవస్థానంలో జరుగుతున్న కార్యక్రమాల్లో జరిగిన అనాచారం కూడా దీనికి కారణం అన్నారు. మృతాశౌచంతో ఉన్న వ్యక్తులు దేవాలయంలో విధుల్లోకి రాకూడదన్నారు.అయినప్పడికి ఈ అషూచంతో ఉన్న కొందరు కొందరు కొండపై విధుల్లో పాల్గొనడ్డాన్ని తప్పు పట్టారు.వెంటనే దీన్ని తప్పు పడుతూ ఆలయ వైదిక సిబ్బంది దృష్టికి తీసుకువెళ్ళామన్నారు.ఆలయంలో ఇలాంటివి నిరోధించవలసిన వైదిక సిబ్బంది, స్థానాచార్యులు ఈ విషయాన్ని బేఖాతరు చేయడాన్ని తప్పు పట్టారు.సింహాచల క్షేత్రంలో ఈరోజు జరిగిన దుర్ఘటన కి జిల్లా కలెక్టర్,ఉత్సవ కమిటీ ఇన్చార్జి రామచంద్ర మోహన్ లు భాధ్యత వహించాలనీ విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేసింది.వర్షం పడిన సందర్భాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పూర్తిగా నిర్లక్ష్యం జరిగిందన్నారు.చందన యాత్ర భాధ్యతలు తీసుకోవడం అంటే. పాస్ లు తీసుకుని దర్శనానికి వెళ్ళడం కాదన్నారు. వీఐపీ ల సేవ కే పరిమితమైన అధికారులు సామాన్యులను గాలికి వదిలేశారని మండిపడ్డారు.



# ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయండి.

**ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్.**

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ (ప్రజాక్షేత్రం):** ఏలూరులో అమరావతిలో మే 2వ.తేదీన అమరావతిలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చేతుల మీదగా జరగనున్న అమరావతి రాజధాని పనులు పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏలూరు జిల్లాలోని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఇన్చార్జ్‌లకు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ దశా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ,సమాచార శాఖామంత్రి కొలుసు పార్థసారథి,దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో పాటు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నియోజకవర్గాల ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం

**పాల్గొన్న యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**

**జమ్మికుంట,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ నియోజకవర్గం లో ఎస్వీఎల్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికిగా యువజన కాంగ్రెస్ జాతీయ ఇంచార్జి కృష్ణా అల్లవారు, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్.మాజీ ఎంపీ టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్. బి నగర్ ఇంచార్జి మధు యాష్ గౌడ్,రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి శ్రవణ్ రావు, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి విచ్చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ,రాష్ట్రంలోనీ అన్ని నియోజకవర్గాల అధ్యక్షులు మరియు మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూరానున్న దేశ భవిష్యత్తు యువతదే అంటూరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి యువజన కాంగ్రెస్ కృషి మరువలేనిది అన్నారు. దేశంలో బిజెపి పార్టీ, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో సెంటిమెంట్ రెచ్చగొడుతూ తమ రాజకీయం పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని దీనివల్ల ఎంతోమంది పేద ప్రజలు, అమాయక ప్రజలు బలైపోతున్నారని వాపోయారు. మోడీ నిరంకుశ పరిపాలనకు యువత త్వరలోనే చరమగీతం పాడి, రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని ప్రధానిగా చూస్తామని తెలిపారు. యువజన కాంగ్రెస్ కు సీనియర్ కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని,సీనియర్ కాంగ్రెస్ కు యువజన కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని కొనియాడారుఅనంతరం, పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన భారతీయులకు సంతాపం తెలిపారు.

## చనిపోయిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నిజామాబాద్,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం చెరువులో పడి చనిపోయిన పుట్ట నవీన్ కుటుంబీకులకు 2001&2002 బ్యాచ్ విద్యార్థులు సుమారు రూ.41,500 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు బుధవారం అందించారు. వారు మాట్లాడుతూ మా తోటి విద్యార్థి అయినటువంటి నవీన్ మరణవార్త చాలా బాధాకరమని మాకు తోచిన సహాయన్ని కుటుంబీకులకు అందించామని పేర్కొన్నారు.



# నీచ సంస్కృతి,నీచ భాష తెలుగుదేశం పార్టీలో లేదు

- అదంతా వైసిపి విష సంస్కృతి
- విశాఖ దక్షిణంపై "తెలుగు శక్తి" దండయాత్ర
- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ని డామినేట్ చేసేందుకు సీతంరాజు యత్నం
- కనీసం దరఖాస్తులను కూడా ఎమ్మెల్యే కు చేరనీయడం లేదు
- తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ ఆరోపణ



**విశాఖపట్నం, ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం) :** తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అనుచరులు తనను వైసిపి కోవర్టుగా ఆరోపించడాన్ని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ జీర్ణించుకోలేకపోతున్న సంగతి తెలిసిందే. ఆ సంగతి అలా ఉంచితే.. తాజాగా బి.వి.రామ్ విశాఖ దక్షిణ నియోజకవర్గంపై "దండయాత్ర" ప్రారంభించారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ని డామినేట్ చేసే విధంగా ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. ఎమ్మెల్యే వంశీ జనసేనకు చెందిన వారని, ఆయనకు ప్రాధాన్యత ఇవ్వనవసరం లేదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నూరిపోస్తున్నారని బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. కనీసం దరఖాస్తులు కూడా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ వద్దకు వెళ్లకుండా అడ్డుకొని సీతంరాజు సుధాకర్ తన వద్దకు రప్పించుకుంటున్నారన్నారు. ఈ విషయంపై ఇటు తెలుగుదేశం అటు జనసేన పార్టీలకు చెందిన అగ్రనేతలు సారించాలని కోరుతున్నారు. ఎన్నికలకు ముందు రెండు నెలల ముందుగా వైసీపీ నుంచి వచ్చిన సీతమ్మరాజు సుధాకర్ కు తెలుగుదేశం పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడును హీనాతిహీనంగా దూషించిన సీతమ్మరాజుకు ప్రాధాన్యత ఇవ్వడం తగదన్నారు. తెలుగుదేశం పార్టీలో నాయకులు ఎవరూ లేనట్టు సీతంరాజుకు వైద్య సేవ.. అది కూడా ఎన్టీఆర్ పేరుతో ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవకు చైర్మన్ పదవిని కేటాయించడంతో.. తెలుగుదేశం పార్టీలో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. అంటే చంద్రబాబు నాయుడుని తిట్టిన వారికే పదవులు ఇస్తారా ? అని బి.వి.రామ్ ప్రశ్నించారు.

**అదంతా వైసిపి విష సంస్కృతి**

తనను వైసిపి కోవర్టుగా చిత్రీకరించాలని చూస్తున్న పల్లా శ్రీనివాసరావు అనుచరులు తమపై తీవ్రమైన పదజాలాన్ని ప్రయోగిస్తున్నారని బి.వి.రామ్ తెలిపారు. తాను విమర్శించినా ఎంతో హుందాగా విమర్శిస్తానని ఏనాడు కూడా స్థాయి దిగజారి మాట్లాడలేదని పేర్కొన్నారు. పల్లా అనుచరుడు తెలుగుదేశం పార్టీ గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు మాత్రం అతి నీచమైన భాషను ఉపయోగిస్తూ వీడియోలను విడుదల చేస్తున్నారన్నారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో "ఒరేయ్ రామ్.. నువ్వు ఒక లుచ్చా" అంటూ తీవ్రమైన పదజాలాన్ని ప్రయోగించారన్నారు. ఇలాంటి నీచ సంస్కృతి, నీచ భాష తెలుగుదేశం పార్టీలో లేదని, ఈ దుష్ట సంస్కృతి వైసిపిలో మాత్రమే ఉందన్నారు. ఈ పరిస్థితులను బట్టి చూస్తే వైసిపి కోవర్టులు పల్లా శ్రీనివాసరావు అతని అనుచరులు అని స్పష్టంగా బహిర్గతం అవుతుందన్నారు. ఇటువంటి వ్యక్తులను పార్టీకి దూరంగా ఉంచాలని.. ముఖ్యంగా ప్రసాదుల శ్రీనివాస రావును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్ పై ఎటువంటి చర్యలు తీసుకున్నారో ప్రసాదుల శ్రీనివాస్ పై కూడా అలాంటి చర్యలే తీసుకోవాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు.

**ఒంటరిగానే చర్చకు వస్తా..**

పల్లా శ్రీనివాసరావు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మధ్య కొనసాగుతున్న అంతర్యుద్ధం నేపథ్యంలో ప్రసాద్ శ్రీనివాసరావు విడుదల చేసిన వీడియోలో చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారన్నారు. వాస్తవానికి ఎవరు కోవర్టులో తేల్చుకునేందుకు తానే చర్చకు ముందుగా పిలుపునిచ్చానని రామ్ తెలిపారు. ఈ పరిస్థితులలో శుక్రవారం నుంచి విశాఖలో అందుబాటులో ఉంటానని..తేదీ, సమయం చెబితే తాను ఒంటరిగానే వస్తానని బి.వి. రామ్ తెలిపారు.

**నాపై ఎమ్మెల్యే గా పల్లా పోటీ చేసి గెలవగలరా?**

కార్పొరేటర్ గా కూడా గెలవలేనని చెపుతున్న ప్రసాదులకు తాను చెపుతున్న సమాధానం ఒక్కటేనన్నారు. గాజువాక నుంచి ఎమ్మెల్యే స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. మరి ఎమ్మెల్యే పదవికి పల్లా రాజీనామా చేసేందుకు సిద్ధమా? అని సవాల్ చేశారు. తాను నామినేషన్ దాఖలు చేసి అమెరికా వెళ్లిపోతానని, ఆ పరిస్థితిలో ఎమ్మెల్యేగా పల్లా గెలిచి చూపించాలని సవాల్ చేశారు.



## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

**ఆర్డీవోకు రమేష్ కి వినతి పత్రం అందజేసిన మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**

**జమ్మికుంట,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):**హుజురాబాద్ ఆర్డీవోకు రమేష్ కి వినతి పత్రంజమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అసలైన నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించాలని ఆర్డీవోను వివరించారు.హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కోసం ప్రభుత్వం సర్వే నిర్వహించి నిరుపేదల కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని వారు కోరడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇండ్లను కేటాయించాలని వారికి సందర్భంగా ఆర్డీవోలు కోరడం జరిగింది.గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు హుజురాబాద్ నియోజకవర్గంలో నిర్మించినప్పటికీ కూడా వాటి పంపిణీ జరగలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.వెంటనే డబల్ బెడ్ రూమ్ లో కూడా అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని వారు జెడ్పిటిసి శ్రీ రామ్ శ్యామ్,ఆర్డీవోను కోరడం జరిగింది.గత ప్రభుత్వం నిర్మాణం చేపట్టినటువంటి డబల్ బెడ్రూములు నిరుపయోగంగా ఉంటున్నాయని వారు సూచించారు.దీని మూలంగా నిరుపేద కుటుంబాలు కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారికి సందర్భంగా వాపోయారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవక తవకలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదని వారు సందర్భంగా పేర్కొన్నారు. అధికారులు పారదర్శకత వ్యవహరించాలని వారు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా వివిధ గ్రామాలలో ప్రారంభించాలని ఆర్డీవోను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు యాంశని శశిధర్, రాజమౌళి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సి సి అధ్యక్షురాలు హౌస్ అరెస్టును ఖండించిన అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు



**ఏలూరు జిల్లా ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ పార్టీ ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన సందర్భంగా ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజీనాల రామ్మోహన్ రావు ఖండించారు.ఏలూరు కాంగ్రెస్ ఆఫీస్ లో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి షర్మిలను హౌస్ అరెస్టు చేయడం చాలా బాధ కలిగించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భువనగిరిలో బుధవారం చిన్నారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు.భువనగిరిలోని విద్యానగర్ లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర రోడ్ పక్కన చిన్నారులు క్రికెట్ ఆడుతుండడాన్ని చూసి కొద్దిసేపు వారితో కలిసి ఆడి మరింత ఉత్సాహపర్చారు. సరైన ఆట వస్తువులు లేకుండా ఆడుతుండటాన్నిగమనించి తన వెంట వారిని స్పోర్ట్స్ షాప్ వద్దకు తీసుకెళ్లి బ్యాట్స్,బాల్స్,కిట్ కొని బహుకరించారు. చదువుతో పాటు ఆటల్లో కూడా బాగా రాణించాలని, జీవితంలో ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు,పుట్టినగడ్డకు మంచి పేరు తీసుకు రావాలని ఎంపీ రవిచంద్ర చిన్నారులకు ఉద్బోధ చేశారు,సంపూర్ణ ఆశీస్సులు అందజేశారు.ఎంపీ వద్దిరాజు కారును స్వయంగా నడుపుతూ చిన్నారులను తిరిగి వారి ఇండ్ల వద్ద దింపారు.ఎంపీ రవిచంద్ర పిల్లలతో కలిసి క్రికెట్ ఆడడాన్ని,ఆయన క్రీడాస్ఫూర్తిని,కిట్ అందించి ప్రోత్సహించడాన్ని, ఔదార్యాన్ని వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు,చుట్టుపక్కల వాళ్లు కొనియాడారు.



## జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షనీయం

- ఫలించిన బీఆర్ఎస్ పోరాటం
- ఇది బీసీల విజయం



**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**దేశవ్యాప్తంగా జనాభా లెక్కలను సేకరించేటప్పుడు,దాంతో పాటుగా కులాల గణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హృదయపూర్వకంగా స్వాగతించారు. ఇది బీఆర్ఎస్ విజయమని,బీసీల ఐకమత్యానికి ఒక ప్రబల నిదర్శనమని వ్యాఖ్యానించారు.అనాదిగా అన్ని రంగాలలో తీవ్ర అన్యాయాలకు,అణిచివేతకు గురవుతున్న బీసీల పక్షాన బీఆర్ఎస్ నిలబడి పోరాటాలు చేసిన ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తమిళనాడులో బీసీల సంక్షేమం,అభ్యున్నతికి అమలవుతున్న కార్యక్రమాలు,పథకాలను బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఆ రాష్ట్రంలో పర్యటించి అధ్యయనం చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చోటు చేసుకున్న తప్పిదాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ఉద్యమించిందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ కల్పించి తీరాల్సిందేనన్న బీఆర్ఎస్ పోరాట ఫలితంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.తమ పార్టీ బీఆర్ఎస్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మొదటి నుంచి కూడా అణగారిన వర్గాలకు కొండంత అండగా ఉంటున్న సందర్భాలను ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్స్ వర్గీకరణకు అనుకూలంగా,చట్టసభలలో మహిళలు,బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కోరుతూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే కాక కేసీఆర్ స్వయంగా ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతిపత్రం అందించడాన్ని.. బీఆర్ఎస్ మంత్రులు,ఎంపీలు పలుమార్లు లేఖలు రాయడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.అలాగే,ఢిల్లీ వేదికగా పలుమార్లు ధర్నాలు చేపట్టి,సభలు, సమావేశాలు నిర్వహించి ఓబీసీల ఐక్యతను దేశానికి చాటి చెప్పామని ఎంపీ వద్దిరాజు వివరించారు. కులగణన చేపట్టే సందర్భంగా ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ,తప్పిదాలు జరుగకుండా పారదర్శకంగా,పకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో 33%,తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్స్ అమలునకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎంపీ రవిచంద్ర ప్రధాని నరేంద్రమోడీని కోరారు.అలాగే,తెలంగాణలో మంత్రివర్గ విస్తరణను వెంటనే చేపట్టి ఖాళీగా ఉన్న ఆరింటిలో నాలుగు పదవులను బీసీలకే కేటాయిస్తూ ప్రాధాన్యత శాఖలు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం

**జమ్మికుంట,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):**

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు రమ స్వర్గీయ మహేందర్ కూతురు సింధుజ వివాహం నరేష్ ల పెళ్లి వేడుకలు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో బుధవారం రోజున జరగగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరై నూతన వధూవరులైన సింధుజ నరేష్ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి,నేరెళ్ల రఘుపతి సీనియర్ నాయకులు అంబాల రాజు ఐలోని సాంబశివరెడ్డి ఒగ్గు కుమార్ స్వామి మ్యాకమల్ల రత్నం ఎగ్గేటి సుధాకర్ బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటిక కు వెళ్లేదారిని కబ్జా చేసినవారి నుండి కాపాడండి

**తహసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు దిగిన సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్,**



**జమ్మికుంట,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):**జమ్మికుంట పట్టణంలోని మోతుగూడెం స్మశాన వాటికకు వెళ్లే దారిని కబ్జాదారుల నుండి కాపాడండి అంటూ కోరుతూ జమ్మికుంట మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్షకు సామాజిక కార్యకర్త సిలువేరు శ్రీకాంత్ దిగారు.వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామంలో ఉన్నటువంటి స్మశాన వాటిక సర్వేనెంబర్ 793/ఏ. ఏ/2, 793/బి గల భూమి నుండి స్మశాన వాటికకు వెళ్లే రహదారిని ఆక్రమించి ఎం.పిఆర్ గార్డెన్ యజమాని నిర్మాణం చేపట్టి స్మశాన వాటికకు వెళ్లకుండా ప్రహరీ గోడను నిర్మించారు.ఈ విషయమై యజమాని పైన పలుమార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గాని ఎవరు కూడా స్పందించకపోవడంతో బుధవారం రోజున ఆమరణ దీక్షకు కూర్చున్నట్లు చిలువేరు శ్రీకాంత్ పాత్రికేయులకు తెలిపారుప్రభుత్వ భూమిని కాపాడి స్మశాన వాటికకు ప్రజలు వెళ్లే విధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు చర్యలు తీసుకునే వరకు ఆమరణ నిరాహార దీక్ష ను విరమించేది లేదని శ్రీకాంత్ తెలిపారుపై విషయమై ఎం పి ఆర్ గార్డెన్ యజమాని ప్రకాష్ రెడ్డి ని వివరణ కోరగానేను ఎలాంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని నాపై కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారే తప్ప అందులో ఎలాంటి వాస్తవం లేదని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ప్రభుత్వ అధికారుల సూచన మేరకే ఎం.పి.ఆర్ గార్డెన్ నిర్మాణం చేపట్టానని అందులో స్మశాన వాటిక కి సంబంధించిన ఒక ఇంచు భూమి కూడా కలవలేదని తెలిపారు.ఏది ఏమైనా నేను న్యాయస్థానంలో తేల్చుకుంటానని కొంతమంది నాపై కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ ,అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రకాష్ రెడ్డి విలేఖరులకు వివరణ ఇచ్చారు.

## బిఆర్ఎస్ రథోత్సవ సభ విజయవంతం చేసిన గులాబి శ్రేణులకు కృతజ్ఞతలు



**నిజామాబాద్,ఏప్రిల్:30(ప్రజాక్షేత్రం):**చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ఎల్కతుర్తి బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బిఆర్ఎస్ మండలం యూత్ అధ్యక్షులు మాజీ వార్డ్ మెంబర్ కల్లేడి రాజు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పిలుపుతో రజతోత్సవ వేడుకలను జయప్రదం చేసేందుకు ఆర్మూర్ నియోజవర్గం ప్రజలకు అలాగే కల్లేడ గ్రామ బిఆర్ఎస్ పార్టీ కేసిఆర్ వీరాభిమానులు ఎల్కతుర్తి తెలంగాణ రజతోత్సవ సభలో మా అధినేత కెసిఆర్ స్పీచ్ కోసం యావత్ తెలంగాణ రాజకీయ నాయకులు ఎంతో ఆసక్తిగా తిలకించడం జరిగింది.మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే ..వరంగల్ సభకు పోటెత్తిన జనమే నిదర్శనం అని అన్నారు.

# అసైన్డ్ భూములపై కొరడా

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**



రంగారెడ్డి జిల్లా పరిధిలోని షాబాద్ మండల కేంద్రంలో ని మారుమూల గ్రామాల్లో, అసైన్డ్ భూములు, అమ్మిన, కొన్న చట్టరీత్యాపరమైన చర్యలు చేపడుతున్నట్లు షాబాద్ తాసిల్దార్, అన్వర్ మహమ్మద్, ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన షాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రజాక్షేత్రం విలేకరుతో మాట్లాడుతూ పేద ప్రజలకు అప్పటి ఇందిరా గాంధీ నిరుపేద ప్రజల జీవనోపాధి కోసం భూములు పంపిణీ చేశారు. దీంతో కొంతమంది అట్టి భూములపై ఆధారపడి జీవిస్తున్నారు, మరికొంతమంది అట్టి భూములను, అమ్ముకొని జల్సాలడుతున్నారు. అట్టి భూములను తాము స్వాధీనం చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. అసైన్డ్ భూములు అమ్మిన, కొన్న జైలుకే, ప్రభుత్వం పేద ప్రజల కోసం పంపిణీ చేసిన భూములను కొంతమంది అమ్మినట్లు తమ దృష్టికి వచ్చిందని అట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన మండిపడ్డారు. త్వరలో ప్రభుత్వం భూభారతి,చట్టంలో భాగంగా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు, నిర్వహించడం ద్వారా ఎవరు భూములు, అమ్ముకున్నారో, ఎవరు కొన్నారో, భూభారతి, చట్టం ద్వారా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, అట్టి భూములను లాక్కుంటామని తాసిల్దార్ పేర్కొన్నారు. ప్రస్తుతం అసైన్డ్ భూములపై సర్వే నిర్వహిస్తున్నామని ఒకవేళ ప్రభుత్వ అసైన్డ్ భూమి, అని తేలితే ఎంతటి వారైనా వారి నుండి అట్టి భూములను ప్రభుత్వపరంగా లాక్కుంటామని హెచ్చరించారు. అసైన్డ్ భూములు సాగు చేసే వారిని వదిలి ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వ అసైన్డ్ భూములు, అని తెలిసి కూడా భూములు కొనడం, చట్ట రిత్య నేరమని పేర్కొన్నారు, అట్టి భూములను అమ్మినవారి నుండి, స్వాధీనపరచుకొని ప్రభుత్వానికి అప్పగిస్తామన్నారు, ఆ సెండ్ భూములు అమ్మిన కొన్న జైలుకే, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ, నిరుపేదలకు, బ్రతకడానికి ప్రభుత్వం భూమిని పేద ప్రజలకుపంపిణీ చేసింది, కాలానుగుణంగా కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పేద ప్రజల వద్ద ఎంతో కొంత ముట్టజెప్పి అట్టి భూములను కైవసం చేసుకొని రెండు చేతులు సంపాదిస్తున్నారు, ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో భూభారతి,చట్టం అమల్లోకి రావడంతో నిరుపేదల వద్ద నుండి కొన్న భూములను ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్టి భూములను లాక్కొని అసైన్డ్ భూములు, అమ్మిన కొన్నవారికి జైలు తప్ప వేరే మార్గం లేదన్నారు.

# సింహాచలం అప్పన్న స్వామి ఆలయంలో అపశ్రుతి

- గోడ కూలి 7 మంది భక్తులు మృతి
- సింహాచలం అప్పన్న స్వామి ఆలయంలో అపశ్రుతి
- నలుగురికి తీవ్ర గాయాలు
- సహాయక చర్యలు చేపట్టిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. వరాహ లక్ష్మీ నరసింహ స్వామి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో 7 మంది మరణించారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం పడింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు.

**మృతి చెందిన వారు**

**పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా**
**ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం**
**కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా**
**గుజ్జరి మహాలక్ష్మి (65), హెచ్‌బీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం**
**పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం**
**పిల్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం**
**పిల్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం**

**ఒకే కుటుంబానికి చెందిన నలుగురు**

మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధారించారు. మృతులు పిల్లా ఉమామహేశ్వరరావు, శైలజ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పని చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం వీరికి వివాహమైంది. ప్రస్తుతం వీరికి వర్క్ ఫ్రమ్ హోమ్ కావడంతో ఇంటికి వచ్చారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు.



**భారీగా తరలివచ్చిన భక్తులు**

వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి భక్తులు పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. తర్వాత స్వామివారి దేహంపై ఉన్న గంధాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా తీశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. తర్వాత ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పించారు. కు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వర ఏర్పాటు చేశారు.

# ప్రశ్నిస్తే కేసులా

- ఇది ప్రజాస్వామ్యం కాదు
- ఇది కేసుల కాంగ్రెస్ పాలన
- అక్రమ కేసుల్లో కోర్టుకు హాజరైన బీఆర్ఎస్ యువ నాయకులు

**జమ్మికుంట,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):** ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంది. కానీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రశ్నించడం నేరం అయిపోయింది.ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన యువ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం ఎంత దుర్మార్గమో ప్రజలు గుర్తించాలికేవలం ప్రభుత్వ వైఫల్యాలపైగళమెత్తినందుకుహుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ యువ నాయకులు కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందిఅక్రమ కేసుల్లో కోర్టుకు హాజరైన వారుమ్యాకల సాగర్ రెడ్డిపోతరవేణి అనిల్ కుమార్ఎడ్ల రాకేష్షేక్ అర్షద్. ప్రభుత్వ నిష్కృశతను, ప్రజలకు మేలు జరగని విధానాలను ప్రశ్నించడమే వారి తప్పాప్రజల సమస్యలపై గొంతెత్తి కేసులా పెట్టాలంటేఇది ప్రజల ప్రభుత్వం కాదు.ఇది ప్రతీకారం తీర్చే ప్రభుత్వం. కాంగ్రెస్పాలనలో ప్రశ్న అడిగితే పోలీస్ కేసు అరెస్టు బెదిరింపులు కోర్టు చుట్టూ తిరుగుదలఇది మా నాయకులను భయపెట్టదని, వెనక్కి నెట్టదని స్పష్టం చేయాలిబీఆర్ఎస్ యువ నేతలు ప్రజల కోసం, హక్కుల కోసం పోరాటాన్ని ఆపరుప్రజల గళం మౌనమయ్యే వరకు ఈ ఉద్యమం ఆగదుఇది కాంగ్రెస్ పార్టీ కాదుఇది అక్రమ కేసుల పార్టీప్రశ్న అడిగే ప్రతీ యువకుడిని వెన్నుతో నిలబెట్టే బీఆర్ఎస్ ఉంది.





## మైనర్‌పై లైంగిక దాడికి యత్నం.. ఇద్దరు అరెస్ట్

**కొత్తూరు ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని పెంజర్ల గ్రామంలో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఏప్రిల్ 28న రాత్రి వేళ ఇంట్లో ఒంటరిగా ఉన్న ఓ మైనర్ బాలికపై ఇద్దరు వ్యక్తులు లైంగిక దాడికి ప్రయత్నించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి మంగళవారం రిమాండుకు తరలించారు. ఈ కేసు గురించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెంజర్ల గ్రామానికి చెందిన బీర్ల రమేష్, గోదా కృష్ణయ్య అనే ఇద్దరు వ్యక్తులు ఒంటరిగా ఉన్న బాలిక ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై లైంగిక దాడికి పాల్పడబోయారు. వెంటనే అప్రమత్తమైన బాలిక వారి నుంచి తప్పించుకుని సమీపంలోని ఇంటి వారికి విషయం తెలియజేసింది. బాధితురాలి తరపున స్థానికులు ఫిర్యాదు చేయడంతో కొత్తూరు పోలీసులు తక్షణమే చర్యలు చేపట్టి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో మంగళవారం నిందితులైన బీర్ల రమేష్ గోదా కృష్ణయ్యలను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ నరసింహారావు వెల్లడించారు.

## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి బాలకృష్ణ

**ఖైరతాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

సినీనటుడు నందమూరి బాలకృష్ణ ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశారు. బాలయ్య కొత్త రేంజ్ రోవర్ కారు కొనుగోలు చేశారు. ఆ కారు నంబర్ టిజి09ఎఫ్0001 రిజిస్ట్రేషన్ కోసం ఆర్టీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులతో బాలయ్య సరదాగా ముచ్చటించారు. అందరూ బాగున్నారా అంటూ అధికారులను మందలించారు. మోడీ అమరావతి పర్యటనకు తాను వెళుతున్నట్టు తెలిపారు. ఇక బాలయ్యకు ఇటీవలే కేంద్రం పద్మవిభూషణ్ అవార్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. సినిమా రంగంలో బాలయ్య చేసిన కృషికి గానూ ఈ అవార్డు దక్కింది. ప్రస్తుతం ఆయన సీనియర్ హీరో అయినప్పటికీ కుర్ర హీరోలతో సైతం పోటీ పడుతున్నారు. ప్రస్తుతం వరుసగా నాలుగు హిట్లను తన ఖాతాలో వేసుకుని ఫుల్ జోష్ లో ఉన్నారు. హీరోగానే కాకుండా అన్ స్టాపబుల్ షో ద్వారా ఆయన ఎంతో క్రేజ్ సంపాదించుకున్నారు. మరోవైపు రాజకీయాల్లోనూ బాలయ్య చురుగ్గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే.



## అందుబాటులో లేని వ్యవసాయ అధికారులు..
# 11 దాటినా విధులకు రారే

**గంభీరావుపేట ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండడం లేదని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం రోజున మండల వ్యవసాయాధికారి కార్యాలయం ఎదుట రైతులు అధికారుల కోసం గంటల తరబడి వేచి చూస్తున్నారు. ఉదయం 11 దాటిన వ్యవసాయాధికారి కార్యాలయంలో అధికారులు ఎవరూ రాకపోవడం, కార్యాలయానికి తాళం వేసి ఉండడం పట్ల వారు మండిపడ్డారు. పలు పనుల కోసం రైతులు ఉదయం 11:10 గంటల వరకు వేచి చూసినా అధికారులు రాకపోవడంతో వారి పై రైతులు మండిపడుతున్నారు. ఏ టైం కి వస్తున్నారు, ఏ టైం కి పోతున్నారు ఎవరికి తెలియడం లేదు. ఫోన్ చేస్తే నేను ఫీల్డ్ మీద ఉన్నానని సమాధానం చెబుతున్నారు.ఇతర గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఉదయం చల్లపూట వచ్చి పోదామనుకుంటే ఇక్కడ మాత్రం ఉదయం 11:10 దాటినా అధికారులు రావడం లేదని దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎండలు తీవ్రంగా కొట్టడం వల్ల రైతులు, ముసలి వాళ్లు బస్టాండ్ నుంచి దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఎండలో పోవాలంటే రైతు వేదిక దగ్గరికి నడుచుకుంటూ వెళ్లాలి. వెళ్లేసరికి ఏ ఒక్క అధికారికి కూడా అందుబాటులో ఉండడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని, అధికారులు రైతులకు అందుబాటులో ఉండేలా చూడాలని పలు గ్రామాల రైతులు గ్రామ ప్రజలు కోరారు.

## మొదటి సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసిన యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాల

**ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో అటానమస్ బ్యాచ్ కు సంబంధించిన బి.టెక్., ఎం.టెక్., ఎం.బి.ఎ. మరియు ఎం.సి.ఎ 202425 విద్యా సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫలితాలను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మరియు సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి సంయుక్తంగా మంగళవారం విడుదల చేసారు.అటానమస్ హోదా దక్కించుకున్న మొదటి సంవత్సరమే అద్భుత ఫలితాలను సాధించుకోగలిగామని తెలియజేశారు.బి.టెక్, యమ్.బి.ఎ,ఎం.సి.ఎ మరియు ఎం.టెక్ కోర్సులకు చెందిన ఫలితాలను కళాశాల పరీక్షా విభాగంలో మంగళవారం విడుదల చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడుతూ అటానమస్ హోదాను సాధించటమే కాక దానికి తగ్గ ప్రత్యేక కార్యాచరణను అవలంబించడం ద్వారా విజయాన్ని అందుకోగలిగామని తెలియజేసారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥జి.ధాత్రి ఫలితాలను వెల్లడిస్తూ ఈ.సి.ఈ. కు చెందిన మధుష 10/10 యస్.జి.పి.ఎ సాధించినట్లు తెలిచజేసారు. సి.యస్.ఈ. (ఎఐ & యమ్ఎల్) కు చెందిన సభాఅబ్రిన్ కు 9.9, సి.యస్.ఈ (డేటా సైన్స్) కు చెందిన ఎ. బినేష్ కుమార్ కు 9.85, సి.యస్.ఈ.కు చెందిన ఎ. కావ్యశ్రీ కు 9.8 మరియు ఈ.ఈ.ఈ. కు చెందిన డి. ప్రశంషా కు 9.65 యస్.జి.పి.ఎ సాధించారని తెలియజేసారు. మొదటి సంవత్సరం అన్ని బి.టెక్ కోర్సులకు గాను తమ కళాశాల 63.48 శాతం ఫలితాలను సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలియజేసారు. వీటితో పాటు యమ్.సి.ఎ. 81.63. యమ్.బి.ఎ. 64.17 మరియు ఎం.టెక్ లో 55.56 శాతం ఉత్తీర్ణతను సాధించామని తెలియజేసారు. ఈ సందర్భంగా విజయాన్ని అందుకున్న విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు,డా॥ జె.రవీంద్రబాబు,డా॥యస్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గోల్కొండ బోనాలు 2025 షెడ్యూల్ రిలీజ్..
# తేదీల వివరాలు ఇవే..!

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** గోల్కొండ బోనాలు 2025 సంవత్సరానికి గాను షెడ్యూల్ విడుదలైంది. జూన్ 26 నుంచి హైదరాబాద్ లో బోనాలు ప్రారంభం అవుతాయని జగదాంబిక మహంకాళీ దేవాలయం షెడ్యూల్ లో పేర్కొంది. తెలంగాణలో బోనాల జాతరను అంగరంగ వైభవంగా జరుపుతారు. తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకునే ఈ బోనాలకు ప్రభుత్వం ప్రతీ ఏడాది పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తుంది. సాంప్రదాయం ప్రకారం ప్రతీ ఏడాది ఆషాడమాసం తొలి గురు లేదా ఆది వారంతో ఈ బోనాలు ప్రారంభమవుతాయి. గోల్కొండలోని జగదాంబికా అమ్మవారు తొలి బోనంతో హైదరాబాద్ లో ప్రారంభమయ్యే ఉత్సవాలు మళ్లీ గోల్కొండలోనే చివరి బోనంతో ముగుస్తాయి. అయితే ఈ ఏడాది ఆషాడమాసం ప్రారంభమయిన తర్వాత జూన్ 26 గురువారం తొలి బోనంతో ప్రారంభమై జూలై 24 గురువారం తుది బోనంతో ఉత్సవాలు ముగుస్తాయి. మొదటి బోనం జగదాంబిక అమ్మవారి ఆలయంలో సమర్పించగా.. రెండో బోనం బల్కంపేట రేణుక ఎల్లమ్మ గుడిలో, మూడో బోనం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ఎత్తుతారు. బోనాల జాతరలో రంగం ప్రత్యేకం. ఈ రంగంలో ఓ మహిళ మట్టికుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది.

**ఈ ఏడాది బోనాల షెడ్యూల్..**


**మొదటి పూజ - జూన్ 26**
**రెండవ పూజ - జూన్ 29**
**మూడవ పూజ - జూలై 03**
**నాల్గవ పూజ - జూలై 06**
**ఐదవ పూజ - జూలై 10**
**ఆరవ పూజ - జూలై 13**
**ఏడవ పూజ - జూలై 17**
**ఎనిమిదో పూజ - జూలై 20**
**తొమ్మిదో పూజ - జూలై 24**



## వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన సిఎన్ రెడ్డి

**వలిగొండ,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామం మాజీ ఉపసర్పంచ్ జక్కుల నరసింహ కుమారుని వివాహానికి హాజరైన గ్రామ పెద్దలు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్లో పెండ్లికి ముఖ్యఅతిథిగా హాజరైన కట్ట మైసమ్మ బొడ్రాయి అఖిలపక్ష చైర్మన్ సిఎన్ రెడ్డి,వలిగొండ మండల ఓబిసిఎల్ అధ్యక్షులు చిలకమ్మరి కనకాచారి,మాజీ సర్పంచ్ జినుకల దానయ్య,ఆవుల బిక్షపతి, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి,మచ్చ గిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, శేఖర్ రెడ్డి,ఓరుగంటి రామచంద్రం,భోగారం దాసు, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# బెట్టింగ్ పై అవగాహన కల్పించిన చింతలపూడి ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజశేఖర్,ఎస్సై కుటుంబరావు

ఏలూరు జిల్లా,ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, IPS ఆదేశాల పై జంగారెడ్డిగూడెం డీఎస్పీ శ్రీ యు. రవిచంద్ర పర్యవేక్షణలో చింతలపూడి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మిత్రమా బెట్టింగ్ లు అంటే అప్పులు, అబద్ధాలు, అరెస్టులు అనే శీర్షికతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన చింతలపూడి ఇన్స్పెక్టర్.చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సిహెచ్. రాజశేఖర్, చింతలపూడి ఎస్ఐ కుటుంబరావు మరియు వారి పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఇన్స్పెక్టర్ కుటుంబరావు మాట్లాడుతూ బెట్టింగ్ వ్యసనం ఎలా వ్యక్తిగత, కుటుంబ, సమాజ జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోందో అనే విషయాలపై వివరంగా ప్రజలకు అవగాహన కల్పించారు. బెట్టింగ్ చేస్తే ఓడేది మన జీవితమే" అనే సందేశంతో యువతలో చైతన్యం కల్పించే ప్రయత్నం చేశారు. బెట్టింగ్ కు బానిసలవుతున్న వారిని గుర్తించి వారికి మానసిక మద్దతు, సలహాలు అందించేందుకు పోలీస్ శాఖ సన్నద్ధంగా ఉందని తెలియ చేసినారు. ప్రజలు గోప్యంగా సమాచారం అందించాలంటే డయల్ 112 కు లేదా జిల్లా ఎస్పీ వాట్సాప్ నెంబర్ 9550351100 ను ఉపయోగించ వచ్చని సూచించారు.చట్ట విరుద్ధంగా బెట్టింగ్, గ్యాంబ్లింగ్ లలో పాల్గొన వద్దని, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనడం పట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.బెట్టింగ్ అనేది ఒక వ్యసనమే కాదు - అది జీవితాల్ని నాశనం చేసే సామర్థ్యం కలిగిన శత్రువు. ఇది అప్పులకు, మోసాలకు, చివరికి అరెస్టులకు దారి తీస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ ఈ మానసిక వ్యాధిని సమాజం నుండి తరిమికొట్టేందుకు ముందడుగు వేయాలి అని, పోలీసు శాఖ ప్రజల భద్రతకే కాదు - మార్గదర్శకత్వానికీ మరియు నిబంధనల ఆచరణ కు చింతలపూడి పోలీస్ అధికారులు ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని ఇన్స్పెక్టర్ ప్రజలకు హామీ ఇచ్చినారు.




# వనపర్తి లో రూ. 193 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):** వనపర్తి లో పలు అభివృద్ధి పనులకు బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి తో కలిసి 193 కోట్ల అభివృద్ధి పనులకు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వనపర్తి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో 2259 చరపు గజాల్లో రూ. 8.50 కోట్లతో నిర్మించిన పి.జి విద్యార్థుల వసతి గృహాన్ని, 1002 చదరపు గజాల స్థలములో రూ. 4.00 కోట్లతో నిర్మించిన ప్రిన్సిపాల్, సిబ్బంది క్వార్టర్ భవనాలకు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సముదాయంలో రూ. 5.00 లక్షలతో ఏ విధంగా ఒక ఇల్లు నిర్మించవచ్చో ఇందిరమ్మ ప్రదర్శన ఇంటిని ప్రారంభోత్సవం చేశారు. అక్కడే రేవల్లి, శ్రీరంగాపూర్, ఎదుల మండల తహసిల్దార్ కార్యాలయాల భవనాలకు శంఖుస్థాపన చేశారు. ఒక్కో కార్యాలయ భవనానికి రూ. 32 లక్షలకు అంచనా ఖర్చు చేయనున్నారు. అదేవిధంగా ఎంపీలాడ్ నిధులు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహ భవనానికి శంఖుస్థాపన చేశారు. కే.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలో ఉన్న పాత భావాన్ని రూ. 69 లక్షల ఖర్చుతో పునర్వ్యవస్థీకరణ చేసిన కళాశాల విద్యార్థుల బాలుర వసతి గృహాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. వనపర్తి జిల్లా ప్రజలు, పిల్లలు ఉదయం సాయంత్రం పూట ఆహ్లాదకరంగా గడపటానికి రూ . 55 లక్షల వ్యయంతో డా. బి.ఆర్. అంబేద్కర్ (నల్ల చెరువు) చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులను ప్రారంభోత్సవం చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కొరకు 200 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు రూ. 175. యూనియన్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్మాణానికి రూ. 2 కోట్లు, విద్యార్థులకు వేసవి క్రీడ శిక్షణ శిబిరాలకు క్రీడా సామాగ్రి



పంపిణీ కోసం రూ.1 లక్ష రూపాయలు మొత్తం 193 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.

రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ యుగంధర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దలు

**వలిగొండ,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం ):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రానికి చెందిన ఇండియన్ డిజె సౌండ్స్ యాజమాని తోట శేఖర్, పెద్దన్నయ్య కీర్తిశేషులు తోటరాజు అలివేలు దంపతుల కుమార్తె వివాహం శివ సాయి ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ వివాహానికి పలువురు ప్రముఖులు,వివిధ పార్టీ నాయకులు,డీజే శేఖర్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో న్యూస్ 24 రిపోర్టర్ పోలేపాక బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ గులాం షానూర్,కూరగాయల షాపు రవి,మెకానికల్ వెంకటేశం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు

- అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పద్మజ దంపతులు
- నిజరూప దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం ):**సింహాచలం లో చందనోత్సవం సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు,దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సింహాద్రి అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వామి వారి చల్లని కరుణ కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.స్వామి వారి దర్శన భాగ్యం కలగడం ఎన్నో జన్మల పుణ్యఫలం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలకు ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే నీతిపూడి గణపతిరావు సేవా పురస్కారం

- సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాలకు ఉద్యమ నేత మాజీ ఎమ్మెల్యే
- నీతిపూడి గణపతిరావు సేవా పురస్కారం
- మమత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరంలో ప్రధానం




**విశాఖపట్నం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం ):**ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం బీమాల వెంకటేశ్వరావు కాంప్లెక్స్ నందు మమత స్వచ్ఛంద సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు

డా. కోరుకొండ జాన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ఠ సేవలందించిన

వారిని గుర్తించి నగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కమ్యూనిస్ట్ ఉద్యమ నేత నీతిపూడి గణపతిరావు స్మారక పురష్కారాలు ప్రధానం చేసారు.అందులో భాగంగా పత్రికా రంగంలో గత మూడు దశాబ్దాలుగా నిస్వార్థ సేవలు అందిస్తున్న విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ డా.నేమాల హేమసుందర రావును అతిథులచే జ్ఞాపిక అభినందన పత్రం అందించి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు సర్పంచ్ గా.., రెండుసార్లు ఎమ్మెల్యేగా నీతిపూడి నీతివంతమైన పరిపాలన అందించారని కొనియాడారు.ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ముందుగా నీతిపూడి గణపతిరావు చిత్రపటానికి ఎమ్మెల్యే గిడ్డి త్యనారాయణ,మాజీ శాసన సభ్యులు మానేపల్లి అయ్యాజీ వేమా,పాముల రాజేశ్వరి దేవి,ఎపిఎస్పీఎఫ్ కమాండంట్ డా. కొండా నరసింహరావు నీతిపూడి గణపతిరావు మనమడు న్యాయవాది నీతిపూడి గణపతిరావు అయినవిల్లి జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు,అంబాజీపేట జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మీ, మాజీ జడ్పీటీసి అరిగెల బలరామూర్తి,డాక్టర్ అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బీమాల వెంకటేశ్వరావు,ప్రముఖ బుర్రకథ కళాకారుడు మంగం సత్యనారాయణ, రాష్ట్రం నలుమూలల నుండి కవులు కళాకారులు రచయితలు రక్తదాతలు ఇతర సేవామూర్తులు పాల్గొన్నారు.

# విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ నగర శివారు ప్రాంతమైన పెద్ద అంబర్ పేట వద్ద రోడ్డు ప్రమాదం జరగడంతో హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని సంపూర్ణ హోటల్ ముందు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో సిటీ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోయాయి. ఓఆర్ఆర్ సమీపం నుంచి కొత్తగూడెం వరకు హైవేపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టారు.



# సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల ఆలూర్ విద్యార్థులు

**నిజామాబాద్ ఏప్రిల్:30(ప్రజాక్షేత్రం ):**ఆలూర్ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు బుధవారం మండల విద్యాధికారి ఎం నరేందర్ తెలిపారు.విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిక మార్కులతో ప్రభంజనం సృష్టించారన్నారు. సుప్రియ 572, ధనిక్ 567, సంజన 567 హర్షిత 567లు సాధించారని అలాగే 45 మంది విద్యార్థులు 500 పైగా మార్కుల సాధించారు. మరో 13 మంది 400 నుండి 500 మార్కులు వచ్చాయి ఆలూర్ మండలంలోని 100% ఉత్తీర్ణత రిజల్ట్ వచ్చిందని పేర్కొన్నారు.ఈ విజయంలో ఉపాధ్యాయులు కృషితో విద్యార్థుల కఠోరఆశ్రమ ఉందని అన్నారు.ఈ ఘనత పాఠశాలకు స్థానిక సమాజానికి గర్వకారణం అని సూచించారు.రాజేష్ రాంప్రభూ,శ్రీకాంత్,అశ్వఖ్ హైమద్,సురేష్,సి ఆర్ పి సంతోష్,విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామ నాయకులు ప్రజలు విద్యార్థులను అభినందించారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన కోరం కనకయ్య,మల్లి బాబు యాదవ్.

ఖమ్మం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ కుమారుడు డా.మద్దినేని పవన్ కృష్ణ గత సంవత్సరం ఇదే రోజున రోడ్డు ప్రమాదంలో మరణించారు.వారికి స్మృతిగా బుధవారం జరిగిన సంవత్సరం కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పవన్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మరియు గరిడేపల్లి గ్రామానికి చెందిన బట్టు శ్రీను ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఈరోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో ప్రాణాలు కోల్పోయి ఆ కుటుంబాలకు తీరని లోటు మిగిల్చారని తీవ్ర విచారం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో షేక్ పతే మహమ్మద్,గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యం జన్నారపు లింగయ్య, నల్లపునేని వినోద రావు, యలమద్ది నరసింహారావు, వల్లం కొండ బ్రహ్మం,మాగం వెంకటేశ్వర్లు,గుజ్జర్లపూడి రాంబాబు మాలోత్ బావ్ సింగ్,గుజ్జర్లపూడి రాంబాబు, అంబడిపూడి వెంకటేశ్వర్లు, పాటి చిన్న లక్ష్మయ్య, ధనియాకుల హనుమంతరావు,దొడ్డ వేణు, వెంకటేశ్వర్లు,అనురాధ, నరసింహారావు అప్పయ్య ఉపేందర్,బట్టు నాను బట్టు రమేష్,తుమ్మ భాస్కర్, గోపి రాణి,రాజేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత

**వలిగొండ,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని నా తల్లగూడెం గ్రామానికి చెందిన ఉండాడి రామకృష్ణ,ప్రీతి, వేడుకల్లో వేములకొండ గుట్ట మచ్చాద్రి ఫంక్షన్ హాల్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యుల కు ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పదివేల రూపాయలు ఏజెఆర్ ఫౌండేషన్ ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో ఏజెఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం

- ధాన్యం రాశుల దగ్గర రైతుల పడిగాపులు
- పట్టించుకోని మంత్రులు
- మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 (ప్రజాక్షేత్రం):** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పర్యటించి రైతుల దీనస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాములో రైతుల దీనస్థితి హృదయ విదారకంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ సాగు నీరు సరిగా రాకున్నా కష్టపడి పండించుకున్న ధాన్యం సకాలములో కొనుగోలు జరగక రైతులు ఐ.కే.పి,పి.ఏ.సి.ఎస్ తదితర కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారన్నారు. యాసంగి పంటలో ఎటువంటి తేమగాని, తరుగుకాని ఉండదు కానీ అధికారులు తేమ ఉందని కొన్నిరోజులు, తాళ్ళు ఉందని కొన్ని రోజులు, గన్ని బ్యాగులు లేవని కొన్నిరోజులు,లారీలు రాలేదని కొన్ని రోజులు చెప్పి రైతులను నానా ఇబ్బందిపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం కొత్త గన్ని బ్యాగులు కొనుగోలు చేశామని చెబుతున్న క్షేత్రస్థాయిలో నాసిరకం బ్యాగుల వాడకం వల్ల అక్కడ కూడా రైతులు తరుగు కోల్పోవడం తో పాటు తేమ,తాళ్ళు అంటూ తరుగు కోల్పోవడంతో రైతులు తీవ్ర నష్టం ఎదురుకుంటున్నారని అన్నారు. రైతులు తూకం అయిపోగానే వాళ్ల పని అయిపోతలేదని బ్యాగులు నింపి ట్రాన్స్పోర్ట్ వరకు ఆగాలివస్తుందని వారికి సరిఅయిన సమయం అధికారులు చెప్పకపోవడం వల్ల రైతులు అన్ని పనులు వదులుకొని అక్కడ ఉండాల్సి వస్తుందని, ఇప్పటికైనా మంత్రులు, అధికారులు వెంటనే స్పందించి సకాలములో మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అండగా నిలిచిన కె.సి.ఆర్ ను వదులుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు హరిగోసా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఇమ్రాన్, నారాయణ నాయక్, మాజీద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల ఫలితాలలో కృష్ణవేణి స్కూల్ విజయ కేతనం

**చౌటుప్పల్,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**

స్థానిక చౌటుప్పల్ మున్సిపాలిటి లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుబీ మోగించారు. దొంతరి శాలిని 600 ల మార్కులకు గాను 559 మార్కులు,యండి రబియ 556 మార్కులు, వర్కాల రోహిత్ 550 మార్కులు మరియు 25 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు,51 మంది విద్యార్థులకు 400 పైగా మార్కుల సాధించినందుకు పాఠశాల చైర్మన్ శ్రీ గుత్తా గోపాల్ రెడ్డి కవిత విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాలా రమేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు వాహేదా బేగం,వెంకటేష్,ప్రియదర్శిని,భవాని,ప్రశాంతి,వాణి,పీయిటి లింగస్వామి,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.





## కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్**



**నారాయణపురం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**కేంద్రం ప్రభుత్వం జనగణన పాటు కులగణన కూడా చేయడం హర్షించదగ్గ విషయం అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్ అన్నారు.ఆయన మీడియా తో మాట్లాడుతూ ఫలించిన బీసీల పోరాటం ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు.బీసీ సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని పెద్ద ఎత్తున ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం జరిగింది.దీని తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవలే కుల గణన ఆధారంగా బీసీలకు రాజకీయ,విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసింది. అలాగే బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరగడంతో కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో జనగణలో కులగనన చేస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42%,బీహార్ లో 65% రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదించాలి. దేశ వ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి,బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదు అని అన్నారు.

## మనువాదాన్ని ప్రతిఘటించండి


- రాజ్యాంగేతర శక్తులు రాజ్యమేలుతున్నాయి
- కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత, ప్రొఫెసర్ పసునూరి రవీందర్
- తాండూర్‌లో పూలే, అంబేద్కర్ జనజాతర

**తాండూరు ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):** "మహాత్మా జ్యోతిబాపూలే,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తుది శ్వాస వరకూ మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారు.. వారే మన ఆధునిక భారతావని నిర్మాతలు.. వారి స్ఫూర్తితో మనువాదాన్ని ప్రతిఘటించాలి" అని కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత ప్రొఫెసర్ డాక్టర్ పసునూరి రవీందర్ పిలుపునిచ్చారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం వికారాబాద్ పూలే, అంబేద్కర్ జన జాతర సభలు జరిగాయి. తాండూరు పట్టణంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కన్న అధ్యక్షతన జరిగిన సభలో రవీందర్ ప్రసంగించారు. పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులను దేశంలో ఒక సామాజిక తరగతికి పరిమితం చేయటం ద్వారా వారిని అవమానిస్తున్నారని అన్నారు. మనువాదంపై పూలే నడిపిన ఉద్యమాలు, సంస్కరణల వల్లే దేశం నేడు ఈ స్థితిలో ఉందన్నారు. బీజేపీ సర్కార్ విధానాల వల్ల రాజ్యాంగం ప్రమాదంలో పడుతోందన్నారు. ప్రజాస్వామ్య దేశాన్ని మత రాజ్యంగా మార్చే కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూలే, అంబేద్కర్ పుట్టిన ఏప్రిల్ నెలను కేవీపీఎస్ మహనీయుల మాసంగా పాటించడంపై అభినందించారు. జన జాతర సందర్భంగా తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు పి.ఆనంద్‌కుమార్ మాదిగ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మైపాల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, కేవీపీ సహాయ కార్యదర్శి బక్కని రాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరుల ను ఆశీర్వదించినజి చిన్నారెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**వనపర్తి జిల్లా పంచాయతీ రాజ్ ఈ ఈ మల్లయ్య కూతురు వివాహం హైదరాబాద్ నాగోల్ పిఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. అట్టి వివాహానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నిఖిత, పవనీష్ దేవగన్ లకు శుభాకాంక్షలు తెలిపి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్, పెబ్బేర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి పెంటన్న యాదవ్, మద్దిగట్ల మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి, బుచ్చిలింగం, బంధు మిత్రులు పాల్గొనడం జరిగింది.





## తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు..!

**ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 30,(ప్రజాక్షేత్రం):**సుల్తానాబాద్ మండలంలోని కనుకుల, తొగర్రాయి గ్రామాలలో తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు చలివేంద్రాలను బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ఏర్పాటు చేసి, ప్రారంభించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్ మాట్లాడుతూ అత్యధిక వేడి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా మండలంలోని కనుకుల,మంచిరామి, తొగర్రాయి,రామునిపల్లి గ్రామాల ప్రజలకు,అలాగే ఆ దారి గుండా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కొంత ఉపశమనం పొందేందుకు ఈ చలివేంద్రాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే ఆపద సమయంలో తప్పకుండా తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని మరియు విద్య ,ఉపాధి,వైద్య, క్రీడాపరమైన అవసరాలకు కూడా ముందుంటామని మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు పాల రామారావు, వాసు అయ్యగారు,రామచంద్ర రెడ్డి, కర్రే కుమార్,కే.తిరుపతి రెడ్డి,కుమార్ బాబు, మైలారం నారాయణ,ఇల్లందుల శ్రీనివాస్,డా. శ్రీనివాస్,కోట కుమార్ రెడ్డి, బోగ సాయి,సతీష్, కోతిరెడ్డి రాంరెడ్డి, బీఆర్ఎస్ యూత్ ఇంచార్జ్ రాజు, అంజయ్య,శ్రీనివాస్,ఓర్రే అజయ్,తుమ్మ రాజేశం,ఉప్పు సది,శశి,క్యాదాసి ప్రణయ్, ప్రజలు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను ప్రారంభించిన ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

**పాల్గొన్న సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**నారాయణపురం,ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**మునుగోడు నియోజకవర్గంలోని మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యుల వసతి గృహము మరియ అధికార క్యాంపు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని సిద్దిపేట గజ్వేల్ సిరిసిల్ల మాత్రమే అభివృద్ధి చేసి మిగతా నియోజకవర్గాలను గాలికి వదిలేసి నియంత పాలన కొనసాగించింది అని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో భాగంగా రైతులకు, మహిళలకు కార్మికులకు ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా ప్రజా పాలనను కొనసాగిస్తుందని అన్నారు. ఈరోజు మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యుల వసతిగృహం మరియు అధికార క్యాంపు నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డికి త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎల్లంకి చంద్రయ్య గౌడ్,మాజీ సర్పంచ్ మానుపాటు సతీష్ కుమార్, సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, ఉపాధ్యక్షులు సుక్క స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెనుముల శంకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ డైనమిక్ లీడర్ చిలకరాజు రాజు,బాజా అంజయ్య,గొల్ల మల్ల సత్యనారాయణ,గుండె రాజేష్, వినోద్,గోపీనాథ్, ఎజాస్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.






## మే డే వాల్ పోస్టర్ విడుదల

**ఘట్టమ్మ జిపి మండల అధ్యక్షురాలు పెద్దమందడి**

**పెద్దమందడి ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**వనపర్తి జిల్లా, పెద్దమందడి మండల కేంద్రంలో మే 1 న, 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను, ఒక పండుగలా కాకుండా దీక్ష దినంగా జరుపుకోవాలని పెద్దమందడి జీపీ కార్మికుల అధ్యక్షురాలు ఘట్టమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మే డే వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల కార్పొరేట్ మతోన్మాద దోపిడీదారులు అణిచివేతలు, వివేక్షకులకు వ్యతిరేకంగా పోరాడుతూ, వర్గ ఐక్యత సాధించి వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్ల నే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందన్నారు. 139 సంవత్సరాల క్రితం 10 గంటల నుండి 16 గంటలు వరకు పని దినముంటే, దాన్ని తగ్గించుకునేందుకు జరిగిన పోరాటంలో ప్రాణాలు సైతం త్యాగం చేశారు. ఆనాటి మన పోరాట యోధులు అని అన్నారు. మేడే 1 నా, జరిగే జెండా కార్యక్రమంలో, పెద్దమందడి మండల పరిధిలోని అన్ని గ్రామాల కార్మికులు, జెండావిష్కరణలో పాలుపంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల జిపి కార్మికుల విభాగం అధ్యక్షురాలు ఘట్టమ్మ, వెంకటమ్మ, సుందరయ్య, ఆంజనేయులు, కురుమన్న, బి.నిరంజన్, వాసన్న, తదితరులు పాల్గొన్నారు.

## యాపర్ల హై స్కూల్ లో యంగ్ ఇండియా శిక్షణా శిబిరం ప్రారంభం

**పలుసా శంకర్ గౌడ్ ప్రధానోపాధ్యాయులు**



**పెబ్బేరు ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**మంగళవారం విద్యార్థులు వేసవి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియగం చేసుకోవాలని యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ కోరారు. రాష్ట్ర విద్యా శాఖ సూచన మేరకు ఆయన సోమవారం యంగ్ ఇండియా శిక్షణా శిబిరాన్ని హై స్కూల్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఈ వేసవి సెలవులలో నలభై రోజుల పాటు ప్రాథమిక ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కాలంలో పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీషు, గణితంలో బేసిక్స్,ఇతర సబ్జెక్ట్ లతో పాటు చెస్ క్యారమ్స్ టెన్నిస్ గ్రామీణ ఆటలలో శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా సబ్జెక్టు లలో నిపుణులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని హెడ్మాస్టర్ శంకర్ గౌడ్ తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, స్వరాజ్యం బాబు రెడ్డి, మాసుం ఉపాధ్యాయులు మైనొద్దీన్, ఈశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బైరోజు చంద్ర శేఖర్, అనూష, కవిత, వైష్ణవి దాదాపు ఎనభై మంది బాల, బాలికలు పాల్గొన్నారు.

## దేవులపల్లి రమేశ్ కు రవీంద్ర భారతి లో సన్మానం

**సిద్దిపేట/నంగునూర్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**




నంగునూరు మండల కేంద్రానికి చెందిన, కవి రచయిత దేవులపల్లి రమేశ్ ను హైదరాబాద్ రవీంద్రభారతిలో మహతి సాహితీ కవి సంగమం,5 వ వార్షికోత్సవం విశ్వవసు నామ ఉగాది కవి సమ్మేళనం పురస్కరించుకొని సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను ముఖ్య అతిథి ఆంధ్రప్రదేశ్ జానపద కళా అకాడమీ తొలి చైర్మన్, పొట్లూరి హరికృష్ణ, పద్మశ్రీ డాక్టర్ కులకలూరి ఇనాక్, సాధనాల వెంకటస్వామి నాయుడు, మహతీ కవి సంగమం, అధ్యక్షులు డాక్టర్. అడిగొప్పుల సదయ్య, చేతుల మీదుగా దేవులపల్లి రమేశ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కవి రమేశ్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు సత్కారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ భాషగా సంస్కృత భాషను ప్రవేశపెట్టాలనే ఇంటర్ బోర్డు యోజనను విరమించుకోవాలని కోరారు. దీనివల్ల తెలుగు భాషకు అన్యాయం జరుగుతుందని తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి తెలుగు వారి పై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవి పొర్ల వేణుగోపాలరావు, డా,వైరాగ్యం ప్రభాకర్,వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వచ్చిన కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 7న జిల్లా కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ

- పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్ పి) జిల్లా అధ్యక్షులు
- ఆర్ మహిపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి


**వికారాబాద్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**బుధవారం దారూర్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలైన కెరెల్లి దారూర్, కొండాపూర్ కలాన్ మున్నూరు సోమవారం గ్రామాలలో మే 7న వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో ప్రపంచ మేధావి ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగం అందించిన ప్రధాత ప్రపంచానికి మొట్టమొదటి ఆర్థిక సూత్రాలను అందించిన ఆర్థికవేత్త భారతదేశ ఆధునిక పితామహులు బోధిసత్వ పరమ పూజ భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సంబంధించిన గోడపత్రికను విడుదల చేసి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేస్తున్నారు. వివిధ ప్రజా సంఘాలు అంబేద్కర్ సంఘాలు యువకులు పెద్ద ఎత్తున రావాల్సిందిగా ఆహ్వానాన్ని తెలియజేసి అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని ఈ విధంగా పండుగల రూపంలో ముందుకు తీసుకుపోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ మే 7న జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.



## మేడే రోజు కు ఒకరోజు ముందే కార్మికులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర గాయల పాలు కావడం అత్యంత విషాదకరం.

- హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ చేత పూర్తి విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలి.
- కంపెనీని జన ఆవాసాలకు దూరంగా తరలించాలి.
- ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ

**యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**మోటకొండూర్ మండలం కాటేపల్లి గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీలో రియాక్టర్ పేలడంతో జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందడం, నలుగురు కార్మికులు తీవ్ర గాయాల పాలుకావడం విషాదకరం అని ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగిన ఈ సంఘటన పట్ల ప్రీమియర్ ఎక్స్ ప్లోజీవ్ కంపెనీ యాజమాన్య నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని అత్యంత ప్రమాదకర పరిస్థితితో కూడిన పని జరిగేటప్పుడు కంపెనీ తగిన నాణ్యత ప్రమాణాలు భద్రతా ప్రమాణాలు పాటించకుండా కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరించి పేద కార్మికుల ప్రాణాలను బలిగొన్నదని, పేద కార్మికుల గాయాలకు కారణంగా నిలిచిందని



భాధిత కుటుంబాలను రోడ్డు పాలు చేసిన ఈ విషాద సంఘటన పై ప్రభుత్వం హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ చేత ఉన్నత స్థాయి విచారణ జరిపి ప్రమాదానికి గల కారణాలు వెలికితీసి కంపెనీ యాజమాన్యం పై కఠిన చర్యలు తెసుకోవాలని అన్నారు. ప్రమాదం లో మరణించిన కుటుంబాలకు రూ 2 కోట్లు ఎక్స్ గ్రేషియా, గాయపడ్డ వారికి రూ 50 లక్షలు ఎక్స్ గ్రేషియో ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది.భాధితులకు పరిహారం అందజేయడం లో ఏ మాత్రం ఆలస్యం అయినా, విచారణ లో ఆలస్యం జరిగినా భాధిత కుటుంభాల పక్షానా ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామని అన్నారు. కంపెనీ లో పనిచేసే ప్రతి కార్మికుడి కి పనికి తగ్గ వేతనాన్ని అందజేయాలనీ అన్నారు. కార్మికుల హక్కులను కాలరాయొద్దని అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ముందు రోజు జరిగిన ఈ ఘటన పేద కార్మికుల కుటుంబాల్లో విషాదం నింపిదని ఎక్స్ ప్లోజీవ్ కంపెనీని జన ఆవాసాలకు దూరంగా తరలించాలని అన్నారు.

## ప్రభు సందేశాలు మానవాళికి ఉపదేశాలు

**టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**కొండాపూర్ ఏప్రిల్ 30(ప్రజాక్షేత్రం):**ఏసుప్రభు సందేశాలు విశ్వమానవాళి సందేశాలని టీజీఐసీ చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలో నూతన చర్చి ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. ప్రపంచ దేశాలలో ఏసుప్రభు బోధనలు, ప్రవచనాలు భక్తులు ఆచరణాలు పాటిస్తున్నారన్నారు. మతాలకతీతంగా బైబిల్ ఆచరిస్తూ దైవ సన్నిధికి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు. ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. మాజీ సర్పంచ్ రామ్ చందర్, వెంకటేశం గౌడ్ సొసైటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి. గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు





# మధ్య రాత్రి నా రూంలోకి వచ్చే ప్రయత్నం చేశాడు

నాగిని పాత్రలో నటించి క్రేజ్ తెచ్చుకున్న బ్యూటీ మౌనీ రాయ్. తొలుత టీవీ సీరియల్స్ చేసినప్పటికీ.. ప్రస్తుతం సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈమె చేసిన లేటెస్ట్ మూవీ 'భూత్ని'. ఈ సినిమా మే 1న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ చిత్ర ప్రమోషన్లలో బిజీగా ఉన్న మౌనీ.. తనకెదురైన భయంకరమైన అనుభవాన్ని బయటపెట్టింది. " సరిగా గుర్తులేదు, ఓసారి ఒక ఊరికి వెళ్లాం. ఎవరో వ్యక్తి నా హోటల్ రూం తాళం దొంగిలించాడు. అర్ధరాత్రి తాళం ఉపయోగించి నా రూంలోకి రావాలని తెగ ప్రయత్నించాడు. అదే టైంలో నా మేనేజర్ తో కలిసి నేను గదిలోనే ఉన్నాను. తొలుత షాకయ్యాం గానీ తర్వాత గట్టిగా అరిచాం. ఈ సంఘటన గురించి హోటల్ రిసెప్షనిస్ట్ ని అడిగితే.. హౌస్ కీపింగ్ వాళ్లు అయ్యింటారని సమాధానమిచ్చారు. అర్ధరాత్రి 12:30 గంటలకు హౌస్ కీపింగ్ ఏంటి? అని గట్టిగా అడిగా. అదే చాలా భయంకరమైన అనుభవం" అని మౌనీ రాయ్ చెప్పుకొచ్చింది.



## అభిమానికి క్షమాపణలు చెప్పిన ప్రీతి జింటా

ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా ఓ అభిమానికి క్షమాపణలు చెప్పారు. ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ప్రీతి ఎక్స్‌లో అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ క్రమంలోనే ఓ అభిమాని 'మీరు బీజేపీలో చేరుతున్నారా?' అని అడగ్గా.. దానికి ప్రీతి కాస్త కఠినంగా సమాధానమిచ్చారు. దీంతో నెట్టింట ఆమె తీరుపై విమర్శలు వచ్చాయి. 'కొన్ని రోజుల క్రితం మీరు చేసిన పోస్ట్ చూస్తుంటే భవిష్యత్తులో బీజేపీలో చేరతారేమో అనిపిస్తుంది. రాజకీయాల్లోకి వస్తారా?' అని అభిమాని అడగ్గా.. దానికి ప్రీతి సమాధానమిస్తూ.. "సోషల్ మీడియాతో వచ్చే ఇబ్బంది ఇదే. ప్రతిఒక్కరూ మనల్ని జడ్జ్ చేస్తారు. నేను గతంలో చెప్పినట్లు దేవాలయాలకు, కుంభమేళాలకు వెళ్తే దాని అర్థం బీజేపీలో చేరతానని కాదు. విదేశాల్లో ఉన్న సమయంలో దేశం విలువ నాకు తెలిసింది. అందరి కంటే నేను ఇప్పుడు భారత్‌ను, భారతీయ సంస్కృతిని ఎక్కువగా గౌరవిస్తున్నాను" అని అన్నారు. ఈ చిన్న ప్రశ్నకు ఇంత కఠినంగా జవాబివ్వాలా అని కొందరు విమర్శించారు. దీంతో తాజాగా ఆమె క్షమాపణలు చెప్పారు.

## 450 డాలర్లు ఇస్తే .. రాత్రికి రాత్రే మాయం చేస్తారు

ప్రముఖ సినీ దర్శకుడు పూరి జగన్నాథ్ తన 'పూరి మ్యూజింగ్స్' పాడ్‌కాస్ట్ ద్వారా విభిన్న అంశాలపై తన అభిప్రాయాలను పంచుకుంటూ ఉంటారు. తాజాగా ఆయన జపాన్‌కు చెందిన 'జొహుట్సు' అనే ఒక విచిత్రమైన ఆచారం గురించి మాట్లాడారు. "వివాహ సమస్యలు, కుటుంబ గొడవలు, అప్పుల పాలైపోవడం, పని ఒత్తిడి తట్టుకోలేక చాలా మంది ఆత్మహత్య చేసుకుని చనిపోతుంటారు. అలా చనిపోయే ధైర్యం లేని వాళ్లకు ఇవన్నీ వదిలేసి ఎక్కడికైనా పారిపోవాలని ఉంటుంది. ఇలాంటి ఆలోచనలకు జపాన్‌లో ఒక మార్గం ఉంది. దానిపేరు 'జొహుట్సు'. అంటే ఆవిరైపోవడం, అదృశ్యమైపోవడం. రాత్రికి రాత్రే ఆ మనిషి మనకు కనపడడు. ఎక్కడికి పోయాడో ఎవరికీ తెలియదు. అడ్రస్ ఉండదు. ఇలా 'జొహుట్సు' మూలంగా ఏటా జపాన్‌లో లక్షమంది మాయమైపోతున్నారు. దీనికి కొన్ని కంపెనీలు ఉన్నాయి. వాటిని 'యునిగేయ' అంటారు. నైట్ మూవర్స్ అని దాని అర్థం. ఇవి చాలా సీక్రెట్‌గా పనిచేస్తాయి. వారికి 450 డాలర్లు ఇస్తే, మనల్ని సమాజం నుంచి మాయం చేస్తారు. మీ ఫ్యామిలీ మొత్తం మాయం కావడానికి 2600 డాలర్లు తీసుకుంటారు. రాత్రికి రాత్రే మన గుర్తింపును మార్చేసి, మనకు కొత్త పేరు పెట్టేసి, ఎక్కడో దూరంగా ఎవరికీ తెలియని గ్రామాల్లో మనల్ని సెటిల్ చేస్తారు" అని తెలిపారు. అలా పారిపోవడాన్ని 'జొహుట్సు'అంటారని దర్శకుడు పూరి జగన్నాథ్ స్పష్టం చేశారు.



## మహేష్ బాబు నయా లుక్ వైరల్

సూపర్ స్టార్ మహేష్ బాబు టాలీవుడ్ స్టార్ హీరోలలో ఒకరు. ఆయన గ్లామర్‌కి ఎవరైన ఫిదా కావల్సిందే. కృష్ణ నటవారసుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన మహేష్ తనదైన నటనతో స్టార్ హీరోగా ఎదిగాడు. ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు తన 29వ చిత్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇండియన్ సినిమా చరిత్రలోనే రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యంత భారీ చిత్రంగా రూపొందిస్తున్నారు. ఏకంగా 1000 కోట్ల బడ్జెట్ లో ఈ చిత్రం తెరకెక్కుతుండగా, ఈ మూవీతని ఆఫ్రికా అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్ చిత్రంగా రాజమౌళి అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. అయితే రాజమౌళి సినిమాలో హీరో లుక్ గత సినిమాల కన్నా భిన్నంగా ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు మహేష్ బాబు లుక్ ఎలా ఉంటుందనే చర్చ గత కొన్ని రోజులుగా నడుస్తుంది. ఈ క్రమంలో మహేష్ బాబు లేటెస్ట్ లుక్ లీక్ అయింది. ఇందులో హెయిర్, గడ్డం పొడవుగా కనిపిస్తున్నాయి. అసలు అక్కడ ఉన్నది మహేష్ బాబా, ఇంకెవరా అని ఒక్కసారి ఆలోచనలో పడ్డారు సూపర్ స్టార్ ఫ్యాన్స్ . ఎంతో హ్యాండ్సమ్ గా కనిపించే మహేష్ ఈ లుక్ లో బీస్ట్ లాగా ఉన్నాడని, గుర్తు పట్టకుండా మారాడని కొందరు కామెంట్ చేస్తున్నారు. కొందరు ఫ్యాన్స్ అయితే మహేష్ లుక్ చూసి సింహాన్ని దగ్గర నుంచి చూస్తున్నట్లు ఉంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైన కూడా మహేష్ లుక్ సోషల్ మీడియాలో వైల్డ్ ఫైర్ లాగా వ్యాపించింది.



## థియేటర్లు దద్దరిల్లేది ఆ రోజే

ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ కథానాయకుడిగా ఓ మూవీ రూపొందుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన కొత్త విడుదల తేదీని ప్రకటించారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం కొత్త విడుదల తేదీని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రకటించింది. 2026 జూన్25న 'ఎన్టీఆర్‌నీల్' మూవీని విడుదల చేయనున్నట్లు తెలిపింది. "ఇద్దరు డైనమిక్ వ్యక్తుల కాంబినేషన్‌లో బాక్సాఫీస్ విధ్వంసమయ్యే అనుభూతికి సిద్ధకండి. 25 జూన్ 2026న థియేటర్లు దద్దరిల్లే సౌండ్స్ మీరు వింటారు. మాస్‌లకే మాస్ అయిన ఎన్టీఆర్ పుట్టినరోజున ప్రత్యేక గ్లింప్స్‌తో వస్తాం" అంటూ మైత్రీ మూవీ మేకర్స్ టీం ప్రేక్షకులకు సూచించింది. అయితే తొలుత ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం ప్రకటించింది. కథ స్పాన్ దృష్ట్యా చిత్రీకరణకు మరి కొంత సమయం పట్టే అవకాశం ఉంది. అలాగే పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు సైతం ఆలస్యమయ్యేలా ఉండటంతో కొత్త విడుదల తేదీని ప్రకటించారు. 'కేజీయఫ్', 'సలార్' సినిమాలకు దీటుగా ఈ సినిమా ఉండాలని, టేకింగ్ మేకింగ్ విషయంలో రాజీపడకూడదని ప్రశాంత్‌నీల్ భావిస్తున్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330